తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం


గురువారం నవంబర్ 27 2025 | సంపుటి :03 | సంచిక :147 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,









# సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

- ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు.
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.
- రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు.

భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం)లోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. పేజి 2లో

## చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంది: సుప్రీం



చట్టాన్ని తప్పించుకొని విదేశాలకు పారిపోయే నేరగాళ్లను వెనక్కి తెచ్చే హక్కు కేంద్రానికి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. తన అప్పగింతను సవాల్ చేస్తూ విజయ్ మురళీధర్ అనే పిటిషనర్ దాఖలు చేసిన వ్యాజ్యంపై బుధవారం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో

## హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన మోదీ

అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అదస్తుందని చెప్పారు. కొన్నేళ్లుగా ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.




2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పవర్‌స్కామ్‌కు తెరలేపింది:




- హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.

2 లో

## పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తగ్గింపుపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?: కేటీఆర్



2 లో

# జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్

**వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ**

**అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్**



తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూర్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=హా)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు.

తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. పేజి 2లో

## గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం



2 లో

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడే అవకాశం



2 లో

# జగన్ నిరూపిస్తే..

## ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా: భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

అమరావతి: అరటి పంటకు గత ఐదేళ్లలో బీమా చెల్లించినట్టు జగన్ నిరూపిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని.. నిరూపించకపోతే ఆయన రాజీనామా చేస్తారా? అని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. జగన్.. పులివెందుల రైతుల వెన్ను విరిచాడని మండిపడ్డారు. 2019-24 మధ్య రాయలసీమకు అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇచ్చినట్లు జగన్ చూపగలరా అని ప్రశ్నించారు. త్వరలోనే అరటి రైతుల సమస్య పరిష్కారమవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. 2019-24 మధ్య రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఎందుకు జరిగాయో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంట విస్తీర్ణం పెరిగి, ఉత్తరాది నుంచి ఎక్కువ దిగుబడి రావటం కారణంగా అరటి రైతులు తాత్కాలిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ అరాచకాల వల్లే పులివెందుల బనానా ప్రాసెసింగ్ యూనిట్ మనుగడలోకి రాలేదని చెప్పారు. జగన్ అసెంబ్లీకి వస్తే అన్ని వాస్తవాలు బయటపెడతామన్నారు.



# 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..



- 2029లో మళ్లీ మేమే వస్తాం
- వైసీపీ నేతలు రాసిపెట్టుకోండి
- రాజోలు గడ్డపై పవన్ సవాల్

ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. పేజి 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం నవంబర్ 27 2025

# సంపాదకీయం

## భారతి ఆరాధకులు కానరారే

'నేను ఎవరి కోసం తీయని రాగాల్ని పాడాలి?.. మన కనుల ముందే దేశం ఆకలితో కుమిలిపోతున్నప్పుడు. దేశమంతా విషాన్ని మథిస్తుంటే, ఢిల్లీ మద్యం సేవిస్తోంది. దేశమంతా చీకటి నిండితే ఢిల్లీ మెరిసిపోతోంది..' అని హిందీ కవి రాంధారీ సింగ్ దినకర్ (1908%-%74) ఆక్రోశించారు. ఆయన బిహారీ. కాంగ్రెస్‌వాది. జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా దినకర్‌ను మూడుసార్లు రాజ్యసభకు ఎంపిక చేశారు. రాజ్యసభ సభ్యుడుగా ఉన్నప్పుడే ఆయన ఈ కవిత రాశారు. దినకర్ కవితలు ప్రజల వెతలను ప్రభావవంతంగా వ్యక్తం చేశాయి. కనుకనే వాటిని జయప్రకాశ్ నారాయణ్ మాత్రమే కాదు, అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీ సైతం అమితంగా అభిమానించారు. ఈ బిహారీ కవి కవితల్ని వాజపేయి అనేక సందర్భాల్లో ఉటంకించేవారు. మోదీ సైతం తరచూ ఉటంకిస్తూ దినకర్ పట్ల తన అభిమానాన్ని చాటుతుంటారు. కాంగ్రెస్‌వాది అయిన ఈ కవి తల్లజుని శతజయంత్యుత్సవాలను భారతీయ జనతా పార్టీ ఘనంగా నిర్వహించింది. అధికార పీఠాలు గుర్తించినా, గుర్తించకపోయినా కవులు, రచయితలు తమ మనసు కలచివేసిన వాస్తవాల గురించి రచిస్తూనే ఉంటారు. చాలామంది జర్నలిస్టులు రాయలేని నిజాలు కవులు, రచయితల రచనల్లో తచ్చాడుతుంటాయని అంగీకరించక తప్పదు.

బిహార్‌లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే నేరచరితులు 68 నుంచి 53 శాతానికి తగ్గిపోవడం ఒక శుభపరిణామం. గతంలో బిహార్‌లో సాహితీవేత్తలు, రచయితలు, కవులు క్రియాశీలంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేవారు. తర్వాతి కాలంలో వారి స్థానంలో నేర చరితులు ప్రవేశించారు. రామకృష్ణ బేణిపురి, లక్ష్మీనారాయణ సుధాంశు, ఫణీశ్వర్‌నాథ్ రేణు వంటి రచయితలు 1950వ దశకంలో ఎన్నికల బరిలో నిలిచి పోరాడారు. బేణిపురి, సుధాంశు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుపాలయ్యారు. ఆ స్ఫూర్తితో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు కూడా. దళితుల హక్కుల పరిరక్షణ, రైతుల ప్రయోజనాల కోసం పోరాడిన ఫణీశ్వర్‌నాథ్ రేణు (1921%-%77) అరారియా జిల్లాలోని ఫోర్బ్స్ గంజ్ నియోజకవర్గం నుంచి 1972లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. కబీర్ గీతాల్ని, రామాయణ శ్లోకాల్ని, అమీర్ ఖుస్రో పర్షియన్ కవితల్ని ఉటంకిస్తూ ఆయన ప్రచారం చేశారు. ఎందరో రచయితలు, కళాకారులు ప్రచారం చేసినా ఆయన కేవలం 5వేల ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు. 'తీస్రీ కసమ్' లాంటి కళాత్మక సినిమాలకు ప్రేరణనిచ్చిన రేణు ఎన్నికల ఓటమి తర్వాత 'కాగజ్ కీ నావ్' (కాగితపు పడవ) అనే నవల రచించారు. అప్పటికి దేశంలో ఎన్నికల వాతావరణం సంపన్నులకు, నేర చరితులకు అనుకూలంగా మారిపోయింది. ఆ తర్వాతి కాలంలో దేశంలో రచయితలు, కళాకారులకూ%-% రాజకీయ వ్యవస్థకూ దూరం రోజురోజుకూ పెరిగిపోయింది. రేణు సృజించిన సాహిత్యంలోని స్ఫూర్తిదాయక మాటలను మోదీ, నితీశ్‌కుమార్ మొదలైన నేతలు తరచూ ఉటంకిస్తూ ఉంటారు.

బిహార్‌లోని మధుబని ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల గాయని మైథిలీ థాకూర్%- మైథిలీ, భోజ్‌పురి, హిందీ భాషల్లో స్వంత గీతాలతో పాటు భక్తి గీతాలూ ఆలపిస్తుంటారు. గాయనిగా సామాజిక మాధ్యమాలలో ఆమె బహుళ ప్రచారం పొందారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో అలీనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఆమె విజయం.. ఉక్కబోస్తున్న వాతావరణంలో ఒక మలయానిలం వీయడం లాంటిదే. మైథిలిని తమ అభ్యర్థిగా బీజేపీ నిలబెట్టడం ఆ పార్టీ ఆలోచనా విధానానికి యుక్తమైన నిర్ణయమే. అయితే దేశంలో తమ పార్టీ భావజాలంతో సంబంధం లేకపోయినా ప్రముఖ రచయితలను, కళాకారులను చట్టసభలకు, ముఖ్యంగా పార్లమెంటు ఎగువసభ అయిన రాజ్యసభకు ఎంపిక చేయడమనే ఒక మంచి సంప్రదాయాన్ని జాతీయ స్థాయిలో కొనసాగించిన నేతలు ఉన్నారు. నెహ్రూ నుంచి వాజపేయి దాకా ఈ సంప్రదాయాన్ని పాటించారు. నెహ్రూ తరచూ రచయితలను తీన్‌మూర్తి భవన్‌కు పిలిచి మాట్లాడడమే కాక గేటు వరకూ వచ్చి వారికి వీడ్కోలు చెప్పేవారు. మైథిలీ శరణ్ గుప్తా, కెఎం.పణిక్కర్, తారాశంకర్ బందోపాధ్యాయ, హరివంశరాయ్ బచ్చన్, జి.శంకర్ కురూప్, ఉమాశంకర్ జోషి, అబూ అబ్రహం, హబీబ్ తన్వర్, భగవతి చరణ్ వర్మ, కుష్వంత్ సింగ్, అమృతా ప్రీతమ్, ఆర్‌కె.నారాయణ్, కర్తార్‌సింగ్ దుగ్గల్, సి.నారాయణరెడ్డి, విద్యానివాస్ మిశ్రా, జావేద్ అఖ్తర్ తదితరులు రాజ్యసభకు నామినేట్ అయిన వారే. సినారెను రాజ్యసభకు నామినేట్ చేసిన సాహిత్య సహృదయుడు వాజపేయి. సినారెను చూడగానే వాజపేయి కవిత్వ పిపాసి అయిపోయేవారు. ఇరువురూ పార్లమెంటు నడవాల్లో ఉర్దూ కవితలను గుర్తు చేసుకుంటూ నడిచేవారు. తర్వాతి కాలంలో పెద్దల సభకు కవులు, రచయితలను ఎంపికచేయడం క్రమంగా తగ్గిపోయింది. ఒకవేళ ఒకరిద్దరిని ఎంపికచేసినా నాటి ప్రమాణాలు వారిలో కనపడడం తక్కువే.

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

మొదటి పేజీ తరువాయి

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

**నారా లోకేష్ సంచలన నిర్ణయం**

తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

## హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్

# సర్వీసెస్‌ను ప్రారంభించిన మోదీ

మొదటి పేజీ తరువాయి


హైదరాబాద్: హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అదస్తుందని చెప్పారు. కొన్నేళ్లుగా ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటికే భారత్ 1500 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చిందని వివరించారు. ఎయిర్‌క్రాఫ్ట్‌ల సర్వీస్ సెంటర్ భారత్‌లో ఏర్పాటు కావడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించే విధానంలో ముందుకు వెళు న్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించినట్లు చెప్పారు.

శాఫ్రాన్ సంస్థ హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇది నగర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఏరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందని వివరించారు. ఏవియేషన్ రంగానికి చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయని, ఎంతో మంది నిపుణులు ఇక్కడ ఉన్నారని పేర్కొన్నారు. శాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

భవిష్యత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ ఖర్చు భారీగా తగ్గుతుంది: రామ్మోహన్ నాయుడు

శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ ఖర్చు భారీగా తగ్గుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. దీని వల్ల ఆ లాభం ప్రయాణికులకు కూడా బదిలీ అవుతుందని పేర్కొన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ కోసం సింగపూర్, మలేసియా వంటి దేశాలపై అధికంగా ఆధారపడుతున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ వల్లే ఇది సాధ్యమవుతోందని వివరించారు. హైదరాబాద్ నగరం ఏవియేషన్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు.

## విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం: చంద్రబాబు



అమరావతి: ప్రజల గుండెల్లో అంబేడ్కర్ శాశ్వతంగా ఉండిపోతారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

"విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం. నిరంతర శ్రమతోనే అనుకున్నది సాధించగలం. సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ఏదైనా సాధ్యమవుతుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకు వెళ్లాలి. చిన్న వయసులోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. నాలుగో సారి సీఎంగా పనిచేస్తున్నాను. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. విద్యార్థులు ఎక్కడా తడబడలేదు. బాధ్యత గుర్తుపెట్టుకునేలా.. స్ఫూర్తినిచ్చేలా మాక్ అసెంబ్లీ నిర్వహించారు" అని సీఎం కొనియాడారు.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడే అవకాశం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ గురువారం వాయుగుండంగా బలపడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆ తరువాత 48 గంటల్లో ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ మరింత బలపడే అవకాశముందని పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో రేపు.. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 35 నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని పేర్కొన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణశాఖ సూచించింది. మలక్కా జలసంధి, ఇండోనేషియాను ఆనుకుని ఉన్న 'సెన్యార్' తుపాను తీరం దాటిందని వెల్లడించింది.

## జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్



మొదటి పేజీ తరువాయి

టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

మొదటి పేజీ తరువాయి

తెలుగు, మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లోకి అనువదించిన రాజ్యాంగ ప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు. "ఈ చరిత్రాత్మక దినోత్సవం సందర్భంగా మీ అందరి మధ్య ఉండటం నాకు సంతోషంగా ఉంది. 1949, నవంబర్ 26న రాజ్యాంగసభ సెంట్రల్ హాలులో రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తి చేసి ఆమోదించుకున్నారు. ముసాయిదా కమిటీ ఛైర్మన్ బీఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగ వాస్తుశిల్పుల్లో ముఖ్యులు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా మన సోదరీమణుల సాధికారతకు పార్లమెంట్ చర్యలు తీసుకుంది. జీఎస్టీ ద్వారా ఆర్థిక సమైక్యతను ప్రోత్సహించారు. ఆర్టికల్ 370తో రాజకీయ సమైక్యతకు ఉన్న ఆటంకం తొలగిపోయింది" అని స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వాలు తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించారు. కాగా.. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వశాఖలు, విభాగాలు, వాటి అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి.

ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని దేశ ప్రజలకు లభించిన వాగ్దానమని పేర్కొన్నారు. దీనిద్వారా ప్రాంతం, మతం, కులం, సంపదతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికీ న్యాయం, సమానత్వం, గౌరవం లభిస్తుందని, అది పేదలు, అణగారిన వర్గాల రక్షణ కవచం అని రాసుకొచ్చారు.

## చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంది: సుప్రీం

మొదటి పేజీ తరువాయి

అక్రమ రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద గుజరాత్‌కు చెందిన విజయ్ మురళీధర్ ఉద్వానీపై 153 కేసులు నమోదయ్యాయని అధికారులు వెల్లడించారు. అతడు 2022లో దుబాయ్‌కు పారిపోయాడు. తనపై జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసును వెనక్కి తీసుకోవాలని, తన అప్పగింత కోసం యూఏఈ ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఉపసంహరించుకోవాలని విజయ్ వేసిన పిటిషన్‌ను గతంలో గుజరాత్ హైకోర్టు తిరస్కరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అతడు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. "మీపై ఎన్నో కేసులు నమోదై ఉన్నాయి. స్వదేశానికి తిరిగిరండి. చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంటుంది" అని విచారణలో భాగంగా సుప్రీం (%ాబజూతీవఎవ జశీబతీ%) వ్యాఖ్యలు చేసింది.

పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. విజయ్‌పై 38 నేరాలు నమోదై ఉన్నాయని, వాటి వివరాలు ఏవీ అతడికి తెలియవని కోర్టుకు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ఆక్షేపించింది. ఆ వివరాలు కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. అదేమీ రాకెట్ సైన్స్ కాదని, అతడికి వ్యతిరేకంగా అరెస్టు వారెంట్ ఉందని గుర్తుచేసింది. "దుబాయ్ లో ఉన్న మీకు ఈ వివరాలన్నీ ఒక పళ్లెంలో పెట్టి అందించాలని అనుకుంటున్నారా..?ఇక్కడికి రండి.. పూర్తి వివరాలు అందుతాయి" అని మందలించింది.

విజయ్ వద్ద అతడి పాస్‌పోర్టు లేదని, సహనిందితుడు ఒకరు కస్టడీలో చనిపోయాడని న్యాయవాది కోర్టుకు వెల్లడించగా.. "అతడిని అధికారులు తీసుకువస్తారులే" అని సుప్రీం వ్యాఖ్యానించింది. ఆ నిందితుడిది సహజ మరణం అని పోలీసులు న్యాయస్థానానికి వెల్లడించారు. ఈ వాదనల తర్వాత పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో.. విజయ్ తరఫు లాయర్ దానిని ఉపసంహరించుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పవర్‌స్కామ్‌కు తెరలేపింది:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50వేల కోట్ల పవర్‌స్కామ్‌కు తెరలేపిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు."రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమీషన్. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలి అని మాత్రమే ఆయన ప్రభుత్వం ఆలోచిస్తోంది. వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై చెబుతున్నారు. రాష్ట్రాన్ని అరాచకాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోంది. కొత్తగా పాల్వంచ, రామగుండం, మక్తల్‌లో 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రూ.50వేల కోట్లు అవసరం. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.10వేల కోట్లు చెల్లించాలి. అప్పుగా రూ.40వేల కోట్లు తేవాలి. ఈ అప్పు ఎక్కడి నుంచి తెస్తారు?"అని హరీశ్‌రావు నిలదీశారు.

## పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తగ్గింపుపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమంటూ రాహుల్ గాంధీ గొప్పగా చెప్పారంటూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు.. రూ.160 కోట్లు ఖర్చు చేశారు. కానీ పంచాయతీ ఎన్నికల్లో వారికి కేవలం 17 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఉన్న 24 శాతాన్ని 17 శాతానికి తగ్గించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..

మొదటి పేజీ తరువాయి

నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

## జిబిఆర్ కళాశాలలో క్విజ్, వ్యాసరచన పోటీలు

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాలలో 76 వ భారత రాజ్యాంగం అమలు దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.బుధవారం ఈ సందర్భంగా డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పిఆర్ఎల్ స్వామి మాట్లాడుతూ 76 వ రాజ్యాంగం అమలు దినోత్సవ వేడుక పురస్కరించుకుని క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆనందరావు, అధ్యాపకులు గరికిపాటి సూర్యనారాయణ మూర్తి,పిఇటీలు మహేంద్ర,దుర్గా ప్రసాద్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్పల్లి మున్సిపల్ లో పిస్తా హౌస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాల యాదయ్య





**తెలుగు వెలుగు నవంబర్ 26**
శంకర్పల్లి మునిసిపల్ లోని హైదరాబాద్ రోడ్డులో పిస్తా హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ మార్కెట్ వైస్ చైర్మన్ కాసేటి చంద్ర మోహన్ శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ప్రకాష్ గుప్తా డైరెక్టర్ సర్దాజు మల్లేష్ ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులురాజేశ్వర్ గౌడ్ రఘునందన్ రెడ్డిప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ చైతన్య యూత్ అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వగృహం లో పవన్ గురుస్వామి కరకమలములచే 18'వ మహా పడిపూజ మహొత్సవం వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరై స్వామి వారి ఆశీర్వచనాలను పొందారు.
మహా పడిపూజ మహొత్సవంలో పాల్గొన్నందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని అప్పారావు మిత్ర బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు స్వాములు సీతారాం స్వామి, శ్రీనివాస్ స్వామి, ఐలయ్య స్వామి, బి. నారాయణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు గోనే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లికి చెందిన సీనియర్ నాయకులు గోనె శ్రీనివాసరావు గురుస్వామి అయ్యప్ప స్వామి మండల దీక్షను భక్తి శ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేసుకుని, శబరి కొండ యాత్రకు ఇడుముడితో కూకట్పల్లి అయ్యప్ప స్వామి ఆలయం నుండి బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా హాజరై శ్రీనివాసరావుని కలిసి అయ్యప్ప స్వామి దివ్యానుగ్రహంతో వారి యాత్ర సాఫల్యంగా, సుఖసంతోషాలతో ముగియాలని ఆశీర్వదించారు.అయ్యప్ప స్వామి భక్తి మార్గంలో ప్రతి అడుగు పవిత్రమై, శబరిమల అయ్యప్ప స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ భక్తులపై చిరస్థాయిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**26.11.2025 - బుధవారం**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ బట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చయతాంబూలాల వేడుకలో సతీసమేతంగా పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు..

# లులు హైపర్ మార్కెట్ లో బ్యూటీ ఫెస్ట్...

- ప్రారంభించిన మిస్ సుప్రనేషనల్ ఏషియా-2023 ప్రజ్ఞ అయ్యగారి...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మిస్ సుప్రనేషనల్ ఏషియా-2023 ప్రజ్ఞ అయ్యగారి ముఖ్య అతిథిగా పాల్గొని లులు హైపర్ మార్కెట్ లో బ్యూటీ ఫెస్ట్ కార్యక్రమాన్ని హైపర్ మార్కెట్ డీజీఎం విశాల్ కుమార్, లులు యాజమాన్యంతో కలిసి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఇన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ ఒకే చోటకు తీసుకువచ్చి అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు.
ఈ బ్యూటీ ఫెస్ట్ ఈ నెల 26 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు జరుగుతుందని విశాల్ కుమార్ తెలిపారు. ఫియామా, ఎంగేజ్ ఆధ్వర్యంలో యార్డ్లీ లండన్, వివెల్ బ్రాండ్ల సమర్పణలో ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ బ్రాండ్లకు చెందిన ఉత్పత్తులతో పాటు పాండ్స్, నివియా లాంటి ఇతర దేశ, విదేశీ బ్రాండ్ల ఉత్పత్తులు సైతం వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమయంలో కాస్మెటిక్స్, పర్సనల్ కేర్, సౌందర్య ఉత్పత్తులపై 50 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే కాకుండా ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

### సూపర్ ఫ్రైడే ఆఫర్లు

లులు మాల్, హైపర్ మార్కెట్ లో ఈ నెల రేపటి నుంచి 30వ తేదీ వరకు సూపర్ ఫ్రైడే సేల్ ఉంటుందని బైయింగ్ మేనేజర్ సఫరుద్దీన్ వెల్లడించారు. అన్ని కేటగిరీల్లో ఎంపిక చేసిన ఉత్పత్తులపై 70 శాతం వరకు తగ్గింపు లభిస్తుందని తెలిపారు. అంతే కాకుండా ఓపెన్ బాక్స్, ఇతర ఆఫర్లు కూడా ఉంటాయన్నారు. మాల్ లోని అన్ని స్టోర్లు ఇందులో పాల్గొంటున్నాయని చెప్పారు.

# తూ.గో.జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు కమిటీ సమావేశం

- ఎమ్మెల్యే నల్లమిల్లి లేవనెత్తిన అంశాలను సమర్థించిన ఎంపీ





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రాజమహేంద్రవరం):**
ఆయకట్టు ధవళేశ్వరంలో మొదలై అటు కాకినాడలో గానీ ఇటు కోనసీమలో గానీ ముగుస్తున్న తరుణంలో ఆ రెండు జిల్లాలకు చెందిన యంత్రాంగం లేకుండా ఇక్కడ తూర్పుగోదావరి జిల్లా అధికారులతో మాత్రమే సమావేశం కావడం వల్ల ఉపయోగం ఉండదని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరం కార్యాలయంలో రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన తూర్పుగోదావరి జిల్లా యిరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐఏబి మీటింగ్ పెడితే గోదావరి డెల్టాకి సంబంధించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో రైతులు, ప్రజాప్రతినిధులు తెలియచేయడం జరుగుతుందన్న తెలిపారు.గోదావరి డెల్టా విడిపోయిన మూడు జిల్లాలకు ఇంటర్ లింక్ కావడం చేత మూడు జిల్లా అధికారులతో కలసి ఒకటే మీటింగ్ పెట్టడం వలన సమస్యల పరిష్కారం సులభంగా ఉంటుందని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి వాదనను ఎంపీ పురంధేశ్వరి సమర్థిస్తూ మూడు జిల్లాలకు సరైన కోఆర్డినేషన్ జరగకపోతే విడి మీటింగ్స్ వలన ఉపయోగం ఉండదని సమావేశంలో అధికారులను ఉద్దేశించి అన్నారు.అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 150 కోట్లు మంజూరు చేసి కాటన్ బ్యారేజ్ ను ప్రమాదకర పరిస్థితి నుండి కాపాడినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యిరిగేషన్ మంత్రి, జిల్లా ఇంచార్జ్ నిమ్మల రామనాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులు తీర్మానానికి ఆమోదం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కొవ్వూరు, రాజానగరం ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు,బత్తుల బల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ , రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్ డివోలు,డిసి చైర్మన్లు, ప్రజాప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలకు చంద్రబాబు తూట్లు

- రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన: సాంబత్తుల చంటి



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా, దళితుల హక్కులను అణిచివేస్తూ “రెడ్ బుక్ రాజ్యాంగం” నడుస్తోందని అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి తీవ్రంగా విమర్శించారు. వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆదేశాల మేరకు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 76వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవ కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం ముందుగా రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సాంబత్తుల చంటి మాట్లాడుతూ - 1949 నవంబర్ 26 న మన రాజ్యాంగం ఆమోదం పొందిందని నేటితో భారత రాజ్యాంగాన్ని అమలు చేసి 76 సంవత్సరాలు పూర్తవుతున్న వేళ, ఆంధ్రప్రదేశ్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు దళితులను అణచివేసే విధానాలు అమలు చేస్తూ రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నారని సాంబత్తుల చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.విజయవాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన తీరు కూటమి ప్రభుత్వ దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనమని అన్నారు.
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని సాంబత్తుల చంటి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.
ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా రాజ్యాంగేతర శక్తులు పరిపాలనలో జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపించారు. రెడ్ బుక్ పాలనను తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని సాంబత్తుల చంటి వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య శక్తులు అన్ని ఏకమై ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ బీసీ సెల్ కన్వీనర్ కొండేటి భీమేష్, పెదపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సుందరపల్లి వీరభద్రరావు, బిక్కవోలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రి గంగరాజు, నీలం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులుగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిన వల్లాల నవీన్ యాదవ్





**జూబ్లీహిల్స్ (తెలుగు వెలుగు ప్రతినిధి )నవంబర్ 26**
ఈరోజు శాసనసభలో గౌరవనీయులైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులుగా నవీన్ యాదవ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు..ప్రజల ఆశల నమ్మకాలను నిలబెట్టుకునే బాధ్యతతో ఆయన అధికారికంగా శాసనసభ సభ్యునిగా తన పదవిని చేపట్టారు..ప్రజా సేవను అత్యున్నత లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతానని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తానని వల్లాల నవీన్ యాదవ్ స్పష్టం చేశారు..ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం %-% ఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని నియోజకవర్గ ప్రజలకు మరింత సమీపంగా సేవ చేస్తానని ఆయన వెల్లడించారు..అభివృద్ధి పథకాల అమలు, యువతకు అవకాశాల విస్తరణ, మౌలిక వసతులను బలపర్చడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు..ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు అజారుద్దీన్ ..మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫైన్ ఖురేషి .. పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..కుటుంబ సభ్యులు..అనుచరులు.. అభిమానులు.. ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలి
- కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపించేందుకు, నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ?వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ?ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఉందని, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూచించారు. దేశంలో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని, పార్టీలో అందరికీ గౌరవం దక్కుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రుణ మాఫీ వంటి పథకాలు ప్రతి గడపకూ చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల మద్దతు పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని, ఈ విషయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని, గత ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని, మనం ఎల్లపుడు ప్రజల మధ్య ఉంటున్నామని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్, చెలకల తిరుపతి, నాగం కుమార్ జగన్మోహన్ రెడ్డి నాగం కుమార్, జగన్మోహన్ రెడ్డి, పిల్లి కనకయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి దయార్గూడ లో ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్‌గూడలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు భారత రాజ్యాంగ నిర్మాత, మహానాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగానికి నమస్కారం చేసి రాజ్యాంగ విలువలను కాపాడాలి అనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మన దేశానికి దిశా నిర్దేశం చేసే అద్భుతమైన పథక గ్రంథమని ప్రతి పౌరుడికి సమాన హక్కులు స్వేచ్ఛ, న్యాయం ఇవ్వడమే కాకుండా, దేశం ఏ దిశగా సాగాలో స్పష్టమైన మార్గాన్ని చూపిందనీ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ స్ఫూర్తిని అనుసరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలతో అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారనీ అన్నారు. సబ్ కె సత్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ అంటూ దేశంలోని ప్రతి సామాన్యునికి సంక్షేమం చేరేలా చర్యలు తీసుకుంటూ రాజ్యాంగ భావజాలాన్ని మరింత బలపరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగూరి పాండు,సంజీవ్ రావు,మేకల నర్సింగ్ ,పోతరాజు యాదగిరి,బ్యాగరి నరసింహ, చెరుకూరి రాజు,మురళి, అనంత నాగరాజు,దుర్గా ప్రసాద్ రావు,ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీ రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధి లేదని ఆరోపిస్తూ బీసీ నేతల నిరసన





**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్: నవంబర్ 26**
బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీలతో చేసిన హామీని నిలబెట్టుకోకుండా మోసం చేస్తుందనే ఆరోపణలతో బీసీ సంఘాల నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసుపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ
కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించి, బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని తీవ్రంగా విమర్శించారు. కులగణన పూర్తయినా, అసెంబ్లీలో బిల్లు ఆమోదమై గవర్నర్, రాష్ట్రపతికి పంపబడినా, కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోవడంతో 42% రిజర్వేషన్ల అమలు నిలిచిపోయిందని పేర్కొన్నారు.
“బీసీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను తీవ్ర నిరాశకు గురి చేసింది. 42 శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేకపోతే బీసీ సమాజం తగిన గుణపాఠం చెబుతుంది,” అని వారు హెచ్చరించారు.
గత ప్రభుత్వంలానే ప్రస్తుత ప్రభుత్వం కూడా రిజర్వేషన్లను 22%కు తగ్గించి పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లడానికి సిద్ధమవుతుండటం బీసీలను అణగదొక్కే కుట్ర అని స్పందించారు. బీసీలు కోరుకుంటే ప్రభుత్వాలను గద్దె దించడమూ, ఎక్కించడం కూడా తమ శక్తిలోనే ఉందని స్పష్టం చేశారు.
కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల బీసీ సమాజం పూర్తిగా మోసపోయిందని, ఇకపై కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. బీసీల రాజకీయ హక్కుల సాధన కోసం సమాజం మొత్తం ఏకం అయ్యే దిశగా కృషి చేస్తామని పిలుపునిచ్చారు.
“ఇప్పటికైనా ప్రభుత్వం జీఓ 46ను రద్దు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేసి, 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసే వరకు పోరాటం ఆగదు” అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవీంద్ర చారి, ఉమామహేశ్వర్, నరాల శ్రీకాంత్, దిలీప్, భార్గవ్, సందీప్, కిషోర్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి వివేకానంద నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజాభిషేకాలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా పాల్గొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు చేసి దేవుని ఆశీస్సులు అందుకున్నారు. సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం భక్తులకు శౌర్యం, విజయం, ఆరోగ్యం ప్రసాదించే పవిత్రమైన రోజని భక్తులు భగవంతుని ఆశీర్వాదాలతో సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని స్వామివారినీ ప్రార్థించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ మహోత్సవం

## స్వీకారోత్సవంలో పాల్గొన్న బండి రమేష్....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నూతనంగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమం అసెంబ్లీలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .ప్రమాణ స్వీకారం అనంతరం నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని బండి రమేష్ సూచించారు.

# రామాయంపేటమండలానికి చెందిన మండలానికి వందమంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు

- మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 26**
మెదక్ జిల్లా రామాయంపేట మండలానికి చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పుంజుకుంటుందని, నాయకుడు ఒక సేవకుడిలా పనిచేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి మెజార్టీ స్థానాల్లోగ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేయాలన్నారు. అసెంబ్లీఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో సత్తా చెప్పిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఈ కమందు కూడా రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజీవుగా సాగుతుందని తిరుగులేని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చే ప్రక్రియలోని పార్టీ ప్రతి ఒక్క నాయకుని కోరుతున్నానని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్రపార్టీ ప్రతి ఒక్క నాయకుని కోరుతున్నానని ఆయన తెలియజేశారు నాయకులు సుప్రభాత రావు, మహిపాల్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# బలభద్రపురం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/బలభద్రపురం)**
బిక్కవోలు మండలం బలభద్రపురం అయ్యప్ప ఆలయంలో వ్యాపారవేత్త తేతల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (బుజ్జి) అరుణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.బుధవారం స్వామి దీక్ష విరమణ సందర్భంగా తేతల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో స్వాములు,భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో తేతల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని సబ్బెళ్ళ రామారెడ్డి (రాముడు గురుస్వామి) ప్రశంసించారుఈ కార్యక్రమంలో తేతల వెంకటరామారెడ్డి వెంకటలక్ష్మి దంపతులు, కొవ్వూరి రామారెడ్డి దంపతులు, సత్తి శ్రీనివాస రెడ్డి చంద్రకళ దంపతులు,కొవ్వూరి సోమశేఖర్ రెడ్డి భువనేశ్వరి దంపతులు,సత్తి తిరుమల నాగ వెంకట రామారెడ్డి కుమారి రమ్య దంపతులు, అన్వేష్ వీర శ్రీ యాన్ రెడ్డి, మేడపాటి సత్తిరెడ్డి, గంగాధర్ రెడ్డి,వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 26**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో , భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని , వారికి వివిధ క్రీడల గురించి సమగ్రంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని దీని ద్వారా విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. తల్లి తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించాలని , విజయం సాధించే విధంగా ప్రేరేపించాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను వివిధ సందర్భాలలో నిర్వహించడం జరుగుతుందని , అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు.
వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖో-ఖో, కబడ్డీ, హ్యాండ్బాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ తదితర పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులతో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తామని ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, వ్యాయమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయులు.. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులకు ఘన సన్మానం

» సన్మానించిన బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**
ప్రవాస భారతీయులు.. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు నాతి శ్రీనివాస్ గౌడ్ బుధవారం వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారి దేవస్థానంకు విచ్చేసిన సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. అమెరికాలో స్థిరపడిన గౌడజాతి ఆణిముత్యం..రాష్ట్రంలో ఎన్నో గౌడ నిరుపేద కుటుంబాలు కష్టాలలో, ఆపదలో ఉన్నప్పుడు నేనున్నానంటూ ఆదుకుంటున్న గౌడ జాతి ముద్దుబిడ్డ, ప్రవాస భారతీయులు, కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (కానా) సభ్యులు నాతి శ్రీనివాస్ గౌడ్ అని వేణుగోపాల్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ సభ్యులు బక్కి అవినాష్, 11 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ లు పాల్గొన్నారు.

# ఘనంగా.. స్వామివారి కళ్యాణం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**



శ్రీ హరి హర పుత్ర శ్రీ ధర్మశాస్త్ర వారి దేవాలయం లో బుధవారం ( 31)వ మండల పూజల సందర్భంగా శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన, సమేత శ్రీ సుబ్ర మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం దేవాలయం పూజారి ఉడుతల శ్రీనివాస్ శర్మ, జాగర్లపూ డి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం జరిగినది. ఉదయం కన్నె స్వాములు దేవాలయము నుండి పాల పన్నీరు కావల్లతో శివాలయ మునకు వెళ్లి శివాలయములో విశేష పూజలు అనంతరం తిరిగి దేవాలయాలకు రావడం జరిగింది దేవాలయంలో అమ్మ వార్లకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళ స్నానా లు చేయించడం జరిగింది. మంగళ స్నానము అనంతరం అలంకరణ చేసిన తదనంత రము ఎదురుకోళ్ల తంతు జరి గినది తరువాత కళ్యాణవేదిక మీదికి రావడం జరిగినది కళ్యాణములో భక్తులు అయ్య ప్పలు సుమారు 2000 మంది కళ్యాణమును తిలకించడం జరిగింది. అనంతరం అయ్యప్పలకు భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కళ్యా ణంలో హనుమకొండ వరంగల్ కాజీపేట చుట్టుపక్కల అయ్యప్పలు పాల్గొన్నారు.

# ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

» జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**
వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలో సర్పంచ్ లు, వార్డు సభ్య లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ




చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన/ అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం టోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు/ సమస్య ఉన్నట్లయితే

# జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**




గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల సహాయక కేంద్రం 24 గంటల పాటు పనిచేస్తుందని, ఎన్నికలకు సంబంధించి సందేహాలు, ఫిర్యాదుల కోసం సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని సూచించారు.

# 46 జీవో ను రద్దు చెయ్యాలి

– జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ పైడిపెల్లి రమేష్

**(తెలుగు వెలుగు ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**
46 జీవో ను రద్దు చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ పైడిపెల్లి రమేష్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలకు ముందు భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది అనంతరం దీక్ష శిబిరం వద్ద బీసీ జేఏసీ జిల్లా చేర్మెన్ పైడిపెల్లి రమేష్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు దీక్షను నిర్వహించినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు.



గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం తోనే ఆగ మేఘాలతో జీవో నెంబర్ 46 తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసే సందర్భంలో రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెడుతున్నాయని సర్పంచులను సైతం రాష్ట్రంలో అగ్రకులాలకే కట్ట పెట్టాలనే కుట్రతోనే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న బీసీలకు పోరాటాలు లేని కొత్త కాదని సాధించేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి రేపు జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై పోరాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి, కోకన్వీనర్లు బర్ల గట్టయ్య,అమృత అశోక్ కురుమ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కుసుమ రాము,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్,టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్,సేవ లాల్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, బిజెపి భూపాలపల్లి అధ్యక్షులు గీసా సంపత్ కుమార్, బిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్దన్, సామాజిక ఉద్యమ కారులు శిలపాక హరీష్, బీసీ సంఘం నాయకులు ఎంజాల రమేష్,మాధవ చారి, తీగలా సంతోష్, మైనార్టీ నాయకులు బాబర్ పాషా,బీసీ మహిళా నాయకులు పుట్టపాక పుష్ప, లక్ష్మి,పద్మవతి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

» జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లాకు సంబంధించిన వివరాలు తెలియజేసిన జిల్లా కలెక్టర్
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**
మొదటి విడత ఎన్నికలలో భాగంగా హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని 24 క్లస్టర్లలో 24 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు గురువారం నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, ఏర్పాట్ల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదుని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నామినేషన్ల ప్రక్రియ, ఏర్పాట్ల వివరాలు కలెక్టర్ తెలియజేశారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో మూడు మండలాలు, 24 క్లస్టర్లు, 24 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రెండో విడతలో ఐదు మండలాలు, మూడో విడతలో నాలుగు మండలాలు ఎన్నికలు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం నుండి ప్రారంభమవుతున్న మొదటి విడత నామినేషన్ పత్రాల స్వీకరణకు నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని, నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని సంబంధిత మండలాలకు పంపించినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని తెలిపారు. రిజర్వేషన్ల వివరాలను టి-పోల్ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎంసిఎంసి, మీడియా సెల్ ను ఈ రోజు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎస్ టి ఏర్పాటు చేశామని, ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, ఎంసీసి నోడల్ అధికారి ఆత్మరామ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అమలు బాధ్యత మన అందరిపై ఉంది










» ప్రజాస్వామ్యానికి బలమైన పునాది
» అధ్యక్షులు వలుస సుధీర్,
» వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు

**తెలుగు వెలుగు వరంగల్ న్యాయవిభాగం. నవంబర్ 26,**
రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ బార్ అసోసియేషన్ హాల్ (అంబేద్కర్ హాల్)లో ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని తెలుపుతూ మన రాజ్యాంగాన్ని కుల మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు గౌరవిస్తూ ఆ ఆశయాల వెలుగులో నడవాలని చెబుతూ మన రాజ్యాంగం మూడు శాశ్వత పునాదులపై నిలబడి ఉందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఈ విలువలు మనకు హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలు కూడా అప్పగిస్తాయంటూ
న్యాయవాదులుగా మన పాత్ర మరింత ముఖ్యమైనది, హక్కులను రక్షించడం, న్యాయాన్ని నిలబెట్టడం, సమాజాన్ని చైతన్యపరచడం మన వృత్తి మాత్రమే కాదు, మన ధర్మం కూడా అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మనందరికీ స్ఫూర్తిదాయకం అంటూ వారి ఆశయాల వెలుగులో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో ముందుకు సాగి అసమానతలు లేని సమాజాన్ని సాధించాలని పాలకులు రాజ్యాంగంపై గౌరవముంచి వ్యక్తిగత ఎజెండాకు తావులేకుండా,నిరంకుశత్వానికి పాల్పడకుండా రాజ్యాంగం సూచించిన పంథాలో ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాలని బార్ అసోసియేషన్ తరఫున పిలుపునిచ్చారు. ఈ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా న్యాయవాదులు రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ ,కోశాధికారి సిరుమల్ల అరుణ, సీనియర్ ఈసి ఇజ్జెగిరి సురేష్, మహిళా సీనియర్ ఈసి కలకోట నిర్మల జ్యోతి,ఈసి సభ్యుడు మర్రి రాజు , తెలంగాణ రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, సీనియర్ న్యాయవాదులు తీగల జీవన్ గౌడ్, వి వెంకట రత్నం, సాయిని నరేందర్, జెన్ను పద్మ,మధుకర్ ప్రసంగించినారు మరియు ఇతర పలువురు న్యాయవాదులు సభలో పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

» భావితరాలకు స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
» కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గంగారం మహేష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**
జమ్మికుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేతలతో కలిసి కరీంనగర్




జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గంగారం మహేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గంగారం మహేష్ మాట్లాడుతూ..బి.ఆర్. అంబేద్కర్ చిరస్మరణీయుడు, అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించేలా భారత రాజ్యాంగం నిర్మించారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి, ప్రతి ఒక్కరికి సమాన హక్కును కల్పించి రాజ్యాంగంలో దాన్ని పొందిపరిచిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రాసిన భారత రాజ్యాంగం వల్లనే ఈరోజు ప్రజలందరూ సమాన హక్కుతోని బతుకుతున్నారన్నారు. భారతదేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ములుగురి సదయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మానపాటి సూర్య, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ రాజ్ కుమార్, 15వ వార్డు కంటెస్టెంట్ కౌన్సిలర్ పాతకాల ప్రవీణ్, అశోక్ పవన్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాదించాలి...

» ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్...




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 26**
ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మన దేశందే కావడం మనందరికీ గర్వకారణం అని అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏభిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని అంశాలను గౌరవించాలన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లే ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకు న్యాయం జరుగుతుందనీ అందరికి సమానం అవకాశాలు దక్కుతున్నాయని అన్నారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాదించాలనీ మంద నరేష్ అన్నారు అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ఉపయోగించి బహుజన రాజ్యాన్ని సాదించాలనీ నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు చరణ్ రాజేష్ మధు లక్ష్మణ్ సాయి కిరణ్ సాగర్ నవ్య సోని ప్రసన్న సంధ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం నవంబర్ 27 2025

## జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం




కొడిమ్యాల తెలుగు వెలుగు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో " రాజ్యాంగ దినోత్సవ " కార్యక్రమమును బుదవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే. వేణు, మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ పి తిరుపతి మరియు కళాశాల అధ్యాపకులైన జయపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ నర్సయ్య, సుమన్, దీక్షిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలిక ఆకస్మిక మృతి



కొడిమ్యాల తెలుగు వెలుగు

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కొడిమ్యాలకు చెందిన తిప్పర వేణి మధుశ్రీ గుడికి వెళ్ళు మెట్లపై ఉన్నప్పుడు విద్యుత్ వైర్ తగిలి అపస్మారక స్థితికి వెళ్ళింది. గమనించిన వెంటనే చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా అప్పటికే పాప మృతి చెందినట్లు తెలిసింది . అప్పటివరకు ఉత్సవాల్లో చలాకీగా ఆడిన పాప అంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామస్తులను ఈ సంఘటన కలచివేసింది.

## కొడిమ్యాల లో రాజ్యాంగ దినోత్సవం



కొడిమ్యాల తెలుగు వెలుగు

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం లిఖితః పురమైన అతి పెద్ద రాజ్యాంగం రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు బీసీలకు కార్మికులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పర్లపెల్లి ప్రసాద్ మాజీ వైసీపీ ఎలా గుర్తి రవి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పర్లపెల్లి ఆనందం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోలా పురం రమేష్ మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక అరుణ్ నేరెళ్ల రాజయ్య పెంట రామయ్య కొత్తూరు శంకర్ కొత్తూరి మహేష్ చిట్టి పాక రమేష్ కొత్తూరు కొండయ్య కట్ల చిరంజీవి మల్లారపు రాజయ్య బొమ్మ సురేష్ జోగినపల్లి వెంకటేశ్వరరావు లింగాల చిన్న అజయ్ సుంకే సంతోష్ కోలాపురం శంకర్ పెంట రాజయ్య కొత్తూరు ఆశయ పెంట మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సింగరేణి కార్మికుడి నేత్రాలు సజీవం



యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

పారిశ్రామిక ప్రాంతంలోని సంతోష్ నగర్ లో నివసించే మాజీ సింగరేణి కార్మికుడు మూల వెంకట్ రెడ్డి (74) ఆకస్మికంగా మరణించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ సలహాదారు మారెల్లి రాజిరెడ్డి అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి వారి నేత్రాలను దానం చేయడానికి భార్య సూరమ్మ కుమారుడు వేణుగోపాల్ రెడ్డి కూతురు నవ్య భాస్కర్ రెడ్డి అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , గౌరవ సలహాదారు మారెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ , కిషన్ నాయక్, అనుము రాములు, ప్రకాష్ రెడ్డి కుల బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు.

విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి వెంకటరెడ్డి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభసభ్యులు శ్రవణ్ కుమార్, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, కే.ఎస్.వాసు, లగిశెట్టి చంద్రమౌళి, వెల్ది కవిత, అనంతరాములు, నూతి సురేష్ అభినందించారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఉద్యోగుల నిరసన

### – తెలంగాణ నుంచి హాజరైన రాష్ట్ర నేతలు

బిహైదరాబాద్,తెలుగు వెలుగు నవంబర్ 26

దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఎన్పీఎస్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు.లి నేషనల్ మూవ్మెంట్ ఫర్ ఓల్డ్పెన్షన్ స్కీమ్ జాతీయ అధ్యక్షుడు వీకే బంధు, సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ నాయ కత్వంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమంలో తెలంగాణ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేశ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగాస్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పాతపెన్షన్ వ్యవస్థను పునరుద్ధరించాలని నేషనల్ మూవ్మెంట్ ఫర్ ఓల్డ్పెన్షన్ స్కీమ్ అనేక ఏండ్లుగా పోరాడుతుందని తెలిపారు. ఈ పోరాటం ఫలితంగానే నాలుగు రాష్ట్రాల్లో పాత పెన్షన్ వ్యవస్థను వ్యవస్థను పునరుద్ధరించారని పునరుద్ధరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ వెంకటేశ్, నరేంద్రరావు, శ్యాంసుందర్, చంద్రకాంత్, నిసర్ అహ్మద్, సర్వ సతీష్ లు పాల్గొన్నారు


# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావిడి....

– ఆశావహుల బుజ్జగింపుల, తాయిలాలు షురూ

బెజ్జంకి, తెలుగు వెలుగు :

రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో ఇరువై రెండు నెలలుగా నిశ్శబ్దంగా ఉన్న గ్రామాలు మళ్లీ రాజకీయ రంగులో మునిగిపోయాయి. సుదీర్ఘ ఆలస్యాల అనంతరం ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఆశావాహుల పరిగెత్తులు గ్రామ వీధుల్లో కొత్త కదనంగా మారాయి. ఇంటింటా తిరుగుతూ ఈసారి నేను పోటీలో ఉన్నాను%ొ% మీ అభిమానం, మీ ఆశీర్వాదం నాకు కావాలి అంటూ ఆశావాహులు ఓటర్లను కోరుకుంటున్నారు. ఎవరి మనసు దెబ్బతీయకూడదనే కారణంతో ఓటర్లు కూడా ఎవరికి లేదు అనలేక, అందరికీ చూస్తాం అంటూ తల ఊపుతూ ముందుకు సాగుతున్నారు.

గ్రామపంచాయతీల గడువు ముగిసి రెండేళ్లు దాటినా, రిజర్వేషన్ల సమస్య తలెత్తడంతో ఎన్నికలు నిలిచిపోయాయి. గత నెలలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న నిబంధనను పాటించాలని హైకోర్టు సూచించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీంతో 50 శాతం లోపే రిజర్వేషన్లు ఉండేలా సవరిస్తూ 25వ తేదీన కొత్త




నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది.

తాయిలాలు.. బుజ్జగింపులు.. గ్రామాల్లో హడావిడి

నోటిఫికేషన్ వెలువడగానే గ్రామాల్లో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగిపోయింది. గెలుపు కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్న ఆశావాహులు ఓటర్ల ఇంటి మెట్లు దాటుతూ మద్దతు కోరుతున్నారు. కొందరు తాయిలాలు ప్రకటిస్తుండగా, మరికొందరు బుజ్జగింపులతో ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అధికారిక ప్రచారం మొదలయ్యేలోగానే 20 రోజుల ముందుగానే ఈ కదలికలు గట్టిగా కనిపిస్తున్నాయి.

పార్టీ గుర్తు లేకున్నా.. పార్టీల ప్రభావం మాత్రం ఉంది

పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు రహితంగా జరుగుతున్నప్పటికీ, గ్రామాల్లో పార్టీలు మాత్రం తమ తమ అభ్యర్థులకు పరోక్షంగా బలం చేకూరుస్తున్నట్లు తెలుస్తోంది. కుల సమీకరణలు, యువజన సంఘాల మద్దతు, మాజీ ప్రజాప్రతినిధుల సూచనలు ఇలా ప్రతి అభ్యర్థి తన బలం పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నాడు. అభ్యర్థుల వ్యక్తిత్వం, ప్రజలతో ఉన్న అనుబంధం, కుటుంబ సంబంధాలు ఇవన్నీ ఓటు నిర్ణయంలో కీలకంగా మారనున్నాయి.

సర్పంచ్ కుర్చీ కోసం పోరు తీవ్రం

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సర్పంచ్ పదవి కోసం పోటీ మరింత హెూరాహెూరీగా మారుతోంది. గ్రామ పాలనలో కీలక పాత్ర పోషించే ఈ స్థానం కోసం ఆశావాహులు ఏకైక లక్ష్యంగా ఓటును సంపాదించడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

ఏదేమైనా ఇప్పుడైతే ఏ గ్రామానికైనా వెళితే ఎన్నికల సందడి తప్పనిసరి దృశ్యంగా మారింది. అభ్యర్థుల అభ్యర్థన ఎలా ఉన్నా మంచి నాయకుడిని ఎన్నుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత ఇక ఓటర్లదే

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

– ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగపై విద్యార్థులకు అవగాహన

బెజ్జంకి, తెలుగు వెలుగు

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఏ దేవస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సమగ్రతతో, సమానత్వాన్ని ప్రతిపాదించే మహత్తర రాజ్యాంగమని పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలు, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థ వంటి అంశాలను




విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగం మన దేశ నిర్మాణానికి బలమైన పునాది అని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

తదుపరి పౌరశాస్త్ర అధ్యాపకులు కే సదానందం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క పాత్ర, రాజ్యాంగం అమలులోకి వచ్చిన పద్ధతి, అప్పటి నుంచి దేశంలో చోటుచేసుకున్న ప్రజాస్వామ్య అభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం



విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ పీఠిక ను సమష్టిగా చదివించడం ద్వారా రాజ్యాంగంపై గౌరవ భావనను పెంపొందించారు.

కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ మురళి సమన్వయం చేస్తూ, యువతలో రాజ్యాంగ విలువలను పటిష్ఠంగా నిలుపుకోవడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు రూ.20 లక్షల నజరానా

– ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
– కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి పిలుపు

బెజ్జంకి, ( తిమ్మాపూర్) తెలుగు వెలుగు

వచ్చే నెల రెండో విడుతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీల అభివృద్ధికి రూ.20 లక్షలు ప్రోత్సాహంగా అందజేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపైననే దృష్టి సారించాలని ఆయన కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తానని, ఆ నిధులతో ఆయా గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టవచ్చన్నారు. మెజార్టీ



సంఖ్యలో సర్పంచులుగా గెలిపించుకోవడం ద్వారా పంచాయతీలపై పట్టు సాధించాలన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, సర్పంచులుగా మనవారిని గెలిపించుకోవడానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలంటేనే ప్రత్యర్థులతో పోటపడటమని, అలాంటప్పుడు గెలుపు అవకాశాలు ఉన్నవారిని మాత్రమే పోటీకి నిలపాలే తప్ప అందరూ పోటీపడకూడదన్నారు. ఎన్నికల సమీపంలో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఏమాత్రం జాప్యం జరగొద్దని, అందరి సమన్వయంతో అభ్యర్థుల జాబితా ఖరారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, శంకపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటకుంటే ప్రతిపక్షాల ముందు పలచనవుతామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపు మనందరి లక్ష్యం కావాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో వివాదాలకు తావివ్వొద్దన్నారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్, నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్,ముక్కిస రత్నాకర్ రావు,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బి.రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి, గట్టు తిరుపతి, చింతిరెడ్డి పద్మ, మొలంగూరి సదానందం, నేరెళ్ల సంతోష్,ఎగ్గని రమేశ్, రాయిని రమేశ్, గాజుల శ్రీనివాస్, మహేశ్, పవన్ కుమార్, జంపయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్

తెలుగు వెలుగు నవంబర్ 26

చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

కరీంనగర్ లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో గల జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు.

రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ మ్యూజియం కరీంనగర్లో ఉండడంతో ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి పెట్టారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి






పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అన్నారు.



మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలని అన్నారు. 15 రోజుల్లోగా మ్యూజియం ఆధునీకరణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ మోడల్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్ ....

బెజ్జంకి, తెలుగు వెలుగు
సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పిఎం శ్రీ మోడల్ స్కూల్లో బుధవారం స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ క్రీడా ఉత్సవానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన ఎంఈఓ మహతి లక్ష్మి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాలతి, కళాశాల ప్రిన్సిపాల్ మాలోతు సంగీత, వైస్ ప్రిన్సిపల్ కలిదా సిరిన్ అధికారికంగా ప్రారంభం చేశారు.





కార్యక్రమంలో 4 హౌసెస్ (అబ్దుల్ కలాం, శకుంతల దేవి, సివి రామన్, రవీంద్రనాథ్ ఠాగూర్) కు చెందిన హౌస్ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రతినిధులు తమ తమ బృందాలను ముందుకు నడిపిస్తూ శోభాయమాన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొనేందుకు విద్యార్థులు ఉత్సాహంగా ముందుకొచ్చారు.
ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత ముఖ్యమైనవి. జట్టు భావం, క్రమశిక్షణ, ఆరోగ్యం ఇవి అన్నీ క్రీడల ద్వారా మాత్రమే పెంపొందుతాయి అని పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచేలా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పాఠశాల గ్రౌండ్‌లో రోజంతా వివిధ క్రీడా పోటీలు, అథ్లెటిక్స్ ఈవెంట్లు ఉత్సాహంగా కొనసాగాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ పాటించాలి ..

బెజ్జంకి, తెలుగు వెలుగు
మండల కేంద్రంలోని బెజ్జంకి మోడల్ స్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన 1949 నవంబర్ 26 సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసింది.




కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంగీత సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పి. కవిత, కే. శారద, జయ శ్రీనివాస్‌తో పాటు ఇన్‌ఛార్జి టీచర్లు పాల్గొని, విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన రాజ్యాంగం గౌరవార్థం అందరూ కలిసి ప్రిఅంబుల్‌ను (ఉద్దేశికను) శ్రద్ధగా పఠించారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ, డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలు, భారత రాజ్యాంగంలోని మౌలిక హక్కులు బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం విద్యార్థుల బాధ్యత అని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నోత్తరాల్లో చురుకుదనాన్ని ప్రదర్శించారు.
స్కూల్ ప్రిన్సిపాల్ మలోతు సంగీత మాట్లాడుతూ, రాజ్యాంగ దినోత్సవం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించే ఒక ముఖ్యమైన సందర్భం అని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రూప్లా నాయక్ తండా సర్పంచ్ ఏక్రగీవం

తెలుగు వెలుగు రుద్రంగి నవంబర్ 26
ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే రూప్లా నాయక్ తండా సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది......
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రుప్లా తండా గ్రామంలో సుమారుగా 502 మంది జనాభా
8 వార్డులు ఉండగా గ్రామ తండాను అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామానికి చెందిన జవహర్ లాల్



నాయక్ ముందుకు రావడంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా జవహర్ లాల్ నాయక్ ను ఏకగ్రీవంగా తండా పెద్దమనిషిగ అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకునట్టు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. జిల్లాలోనే మొదటి ఏకగ్రీవ పంచాయతీగా రుప్లా తండా పంచాయతీ నిలిచింది. సర్పంచ్ గా ఎన్నికైన జవహర్ లాల్ నాయక్ ను పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ జవహర్ లాల్ నాయక్ పేర్కొన్నారు...
ఇదే తరహాలో మరో రెండు తాండలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయి...

# భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుంది

-ఆర్జీ-2 ఎస్వోటుజీఎం మాలోత్ రాముడు



యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు
భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆర్జీ-2 ఎస్వోటుజీఎం మాలోత్ రాముడు అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశవ్యాప్తంగా నిర్వహించబడే భారత రాజ్యాంగ దినోత్సవంను ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వోటుజీఎం మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో వ్యవస్థకు అందించే బలం, ప్రతి పౌరుడు రాజ్యాంగ కార్మికుల హక్కులను రక్షించడంలో, సామాజిక న్యాయం సాధనలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాజ్యాంగం అందించే స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం సూత్రాలు ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు పాటించాల్సినేవని ఆయన పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవం రాజ్యాంగంతో పొందిన హక్కులేన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఏజీఎం పి. అరవింద్ రావు, డీవైపీఎం వేణుగోపాల్, అధికారులు ధనుంజయ, షరీఫ్ మహమ్మద్, జె. సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

# సనుగుల పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక

చందుర్తి: సనుగుల ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతభూని అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూళమాలలు వేసి జై భారత రాజ్యాంగ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగం స్వీకరించిన రోజైన నవంబర్ 26 ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం (%జశీఅర్‌ఊ్‌బ్‌అశీఅ ఖుఎ%)గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నాము 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా అది 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది ఈ



చారిత్రాత్మక రోజును స్మరించుకునేందుకు 2015లో భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని
ఈ సందర్భంలో రాజ్యాంగ ప్రధాన రచయిత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను దేశం కృతజ్ఞతతో స్మరిస్తోందని ఆయన దూరదృష్టి, సామాజిక సమానత్వం పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య విలువలపై అచంచల విశ్వాసం భారత రాజ్యాంగ నిర్మాణానికి పునాది అయ్యాయి రాజ్యాంగం మన దేశంలోని ప్రతి పౌరుడికి మూల హక్కులు, బాధ్యతలు, అలాగే సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను అందిస్తుందని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పౌరులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉండాలని పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ కోరెపు శ్రీనివాస్ న్యాతరి నాగమణి యాస నవ్య ఎగోళం మాదవి విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

మంథని, తెలుగు వెలుగు
మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభమైనాయి. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోనున్నారు. ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. షష్టి తిథి నుండి పౌర్ణమితి వరకు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హోమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. దూర్వాస మహర్షి అంబరీసున కు ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారంలో స్వీకరించారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ



దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతారము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడి లో శ్రీ సాయినాథునిగా అవతరించి జనులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమములో పాల్గొంటారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా నవరాత్రుల చివరి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తారు. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన సపోస్ క్రిస్మస్ వేడుకలు




యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు
పట్టణంలో సీఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ ఆవరణంలో 8వ కాలనీ, పరిసర ప్రాంత క్రైస్తవులు క్రిస్మస్ మాసం ప్రారంభమైన సందర్భంగా ప్రెసిబిటర్ కె. బ్యూలా వాట్సన్ అధ్యక్షతన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కరీంనగర్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ ఎస్. సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. క్రీస్తు జనన విశిష్టత ఆయన లోకానికి నేర్పిన శాంతి ప్రవచనాలపై వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్, యూత్, స్త్రీల మైత్రి వారు ఆలపించిన ప్రత్యేక కీర్తనలు మరియు బైబిల్ స్కిట్ అనంతరం కాంప్ ఫైర్ ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాస్ట్రేట్ చైర్మన్ కె.వాట్సన్, ఐజీసీసీ గ్రూప్ ఉమెన్స్ సెక్రెటరీ డోర్కా, సెక్రటరీ జాన్ సుందర్, కోశాధికారి డి. అబ్రహం, కె. దేవిడ్ రాజ్, జి. శ్రీనివాస్, బి. శామ్యూల్ రాజ్ , ఐ. రత్నకుమారి,సీహెచ్. సునీత, ఎం. దీపిక, ఎం. జ్యోతి, పరిసర ప్రాంత క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజల చేతిలో ఆయుధం రాజ్యాంగం. - ప్రముఖ కాలమిస్ట్ సంపతి రమేష్

వేములవాడ, తెలుగు వెలుగు
వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత మరియు కాలమిస్ట్ సంపతి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం గురించి మాట్లాడారు. భారత రాజ్యాంగం నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారు. భారత ప్రజల సంపూర్ణ ఆమోదం పొందడం, పౌరుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడడం వల్ల ఇప్పటికి గొప్పగా వర్ధిల్లుతుంది. కోట్లాది ప్రజలకు విముక్తి కల్పించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలి. అణగారిన వర్గాల ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం. సమానత్వాన్ని అర్థం చేసుకోవాలంటే బాల్య దశ నుంచి రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి.





ప్రతి విద్యార్థి కూడా రాజ్యాంగ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పుస్తకాలను ఉచితంగా



బహుకరిస్తున్న బహుజన సేన సంస్థను అభినందించారు. బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంగా గత రెండు సంవత్సరాల నుండి రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దేశ ప్రజలందరూ రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె ఫైజన్, ఎస్.కె అబ్దుల్ విక్రమ్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారం ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రచయిత

వేములవాడ తెలుగు వెలుగు
మారం ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించినటువంటి ప్రముఖ రచయిత గాయకులు బుర్ర సతీష్ గౌడ్ ప్రవీణ్ కుటుంబానికి కళాకారులందరూ అండగా ఉంటామని వారి తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించారు



తెలుగు-వెలుగు

గురువారం నవంబర్ 27 2025

## బ్రాహ్మణ కులాన్ని కించపరిచేలా పాటపాడిన జీడి సారయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయసారథి
- ఇటీవల ఒక సమావేశంలో బ్రాహ్మణులను వెక్కిరిస్తూ పాడిన పాటను తీవ్రంగా ఖండించిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా. సముద్రాల విజయసారథి



యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

ధర్మబద్ధ జీవితాన్ని గడుపుతూ నిష్ట, నియమాలతో, సత్ ప్రవర్తనతో బతుకుతూ, సంస్కృతి పరిరక్షణలో ముందుండే బ్రాహ్మణుల సమాజాన్ని అవమానించే ఉద్దేశంతో జీడి సారయ్య పాడిన పాటను బ్రాహ్మణ సమాజం మనోభావాలపై దాడిగా పరిగణిస్తూ, దీనిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుందని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయ సారథి అన్నారు. బ్రాహ్మణులపై దాడి అంటే సనాతన సంస్కృతికి, హైందవ విలువలపై దాడిగా భావిస్తూ, రాజ్యాంగ బద్ధంగా ఒక కులాన్ని తక్కువ చేసి మాట్లాడే హక్కు ఎవరికీ లేదని, బ్రాహ్మణ కులాన్ని కించపరచడం, మానసిక దాడులు చేయడం, వెక్కిరించడం కూడదన్నారు. బ్రాహ్మణ కులాన్ని కించపరిచేలా పాటలు పాడిన జీడి సారయ్యను అరెస్ట్ చేసి అతనిపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిపించింది ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైభవంగా మల్లన్న జాతర మహొత్సవం







కోరుట్ల, తెలుగు వెలుగు

సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అయిలాపూర్ గ్రామం పూదోట మల్లన్న జాతర మహొత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామ శివారులోని మల్లన్న గుట్టపై గల మల్లన్న ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. కాగా ఆలయ ఆవరణలో పట్నాలు వేసి, మల్లన్నకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మల్లన్న జాతర వేడుకల్లో గ్రామంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యలో భక్తులకు పులిహోర వితరణ చేపట్టారు. ఈ వేడుకలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## - ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన ఎస్సై



- ఆళ్ళపల్లి తెలుగు వెలుగు

కారు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామానికి చెందిన జారె రమేష్ (35) గత కొన్ని సంవత్సరాలుగా ఆళ్ళపల్లి మండలం పెద్ద వెంకటాపురం గ్రామంలో భార్య శారద, పిల్లలతో నివసిస్తున్నాడు. పని నిమిత్తం రమేష్ కొప్పురాయికి ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా.. కొత్తగూడెంకు చెందిన గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కారులో ఆళ్ళపల్లి మండల కేంద్రానికి వచ్చి, వెళ్తుండగా.. మండలంలోని అనంతోగు గ్రామం చెక్ డ్యాం నిర్మాణం వద్ద ఎదురెదురుగా కారు, బైక్ ఢీకొన్నాయి. దాంతో బైక్ నడుపుతున్న రమేష్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని తెలిపారు. కారు, బైక్ ముందు భాగాలు నుజ్జు నుజ్జు కాగా, విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.సోమేశ్వర్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కారులో వచ్చిన నలుగురు వ్యక్తులు పూటుగా తాగి ఉన్నట్లు ఘటనా స్థలంలోని వారు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓటర్లకు అవగాహన సదస్సు



శంకరపట్నం తెలుగు వెలుగు


శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో హుజురాబాద్ ఏసిపి మాధవి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కన్నాపూర్ గ్రామంలోని ప్రజలకు ఎన్నికల నియామవళి గురించి వివరించారు ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ ఎటువంటి ఆందోళనలు ఘర్షణలకు పాల్పడవద్దని తెలిపారు ఎన్నికలను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కేసులు చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది కన్నాపూర్ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ధర్మపురి హై స్కూల్ మరియు కస్తూర్బా గురుకుల విద్యాలయంలో బాల్య వివాహాల పై అవగాహన.










జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 26

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు మోడల్ స్కూల్ నందు బాల్య వివాహా"లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి పరిరక్షణ అధికారి పడాల సురేష్ మరియు సోషల్ వర్కర్ గంగాధర్ బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.

బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి,21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలుపుతూ, బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇటువంటి ఆకర్షణలకు లోను కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకొని వారు కలలు కంటున్న ఆశయ సాధనకై ప్రయత్నించాలని వివరించారు బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నక్కలపేట గ్రామ పంచాయతీ ఆవరణ లో బాల్య వివాహాలపై అవగాహన






ధర్మపురి తెలుగు వెలుగు నవంబర్ 26

ధర్మపురి మండల్ పెద్దనాక్కాలపేట గ్రామపంచాయతీ ఆవరణంలో మరియు జిల్లా పరిషత్ స్కూల్లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి ఆరుట్ల రజిత కార్యాలయంలో గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి మరియు స్కూల్ లోని పిల్లలకు బాలవివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.

బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరియు బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ అంగన్వాడి టీచర్ మంగ, శాంత, సరస్వతి గారు ఆశవర్క్, వి.ఓకాల్ జామున గారు మహిళలు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి-

- రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయచంద్ర




తెలుగు వెలుగు, ఉమ్మడి వరంగల్ బ్యూరో :

ప్రజాస్వామ్యం విజయవంతంగా కొనసాగాలంటే రాజ్యము,ప్రజలు, న్యాయవ్యవస్థ, మీడియా పారదర్శకంగా 2/4 వ్యవహరిస్తే రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించిన వారమవుతామని కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ విజయచంద్ర అన్నారు. సుబేదారిలోని యూనివర్సిటీ మహిళా కళాశాల లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరి ంది. ఈ కార్యక్రమానికి రాజనీతి శాస్త్ర విభాగ ఇన్చార్జి డాక్టర్ లలిత కుమారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ చంద్ర మాట్లాడుతూ దేశంలో రాజకీయ మార్పులు వచ్చిన, ప్రభుత్వాలు మారిన దేశ వ్యవస్థ సాఫీగా పని చేయడానికి మన భారత రాజ్యాంగం ఇచ్చిన స్థిరమైన వ్యవస్థ కారణమని, భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి మార్గం చూపే జీవన పత్రం మన రాజ్యాంగం అని, భారత రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంగా దేశ స్థిరత్వానికి బలమైన పునాదిగా ఉంటుందని, ప్రజాస్వామ్య విలువల్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్ సౌజన్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవించడంతోపాటు ప్రాథమిక విధులను కూడా తప్పనిసరిగా పాటించినప్పుడే రాజ్యాంగ విలువలని కాపాడిన వారమవుతామని చెప్పారు.సీనియర్ అడ్వకేట్ వీరభద్రరావు మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధిస్తే, రాజ్యాంగ నిర్మాతలు రచించిన రాజ్యాంగం ద్వారా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశ ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని, రాజ్యాంగ విలువలను, స్ఫూర్తిని కాపాడే బాధ్యత యువకులపైనే ఉందని చెప్పారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాధ్యులు ఏం కవిత మాట్లాడుతూ మహిళలపై జరిగే అఘాయిత్యాలకు, అరాచకాలకు, వేధింపులకు గురైన బాధితులకు న్యాయసహ్యం అందించేందుకు హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ( %ణఅర్. ావస్త్రుశ్రీ ఎవశ్రీశ్రీ ఖప్త్రశీతీఙం - ణూూా%) ఎప్పుడు అందుబాటులో ఉంటుందని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజనీతి శాస్త్ర విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు వకృత్వ పోటీలో గెలుపొందిన విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ సోమలింగం, డా. మధు, డాక్టర్ బాసాని లావణ్య, డాక్టర్ జెట్టి రాజేందర్, రుబీనా, సురేష్, కరిష్మా, డాక్టర్ తిరుపతి, డిస్ట్రిక్ లీగల్ సెల్ అథారిటీ బాధ్యులు శ్రీకాంత్ మరియు మహిళా కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నాగారం కమలాపూర్ లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించినసఖి శారద





జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 26

జిల్లా మహిళాభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి మండల్ నాగారం, కమలాపూర్ గ్రామం పంచాయితీ కార్యాలయంలో ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జగిత్యాల సఖి కేంద్రం నుండి శారద మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దానికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని, పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని,18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవలు అందుబాటులో ఉన్నయని, చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ శాఖ విభాగం 100, సఖి కేంద్రం 181 పోన్ సౌకర్యం చదివినయోగం చేసుకోవాలన్నారు.

పిల్లలలో 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లిళ్లు చేసినట్లయితే శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉండదని అన్నారు.బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు లక్ష్మణ్ గారు, ఏఎన్ఎం సుజాత,అంగన్వాడీ టీచర్స్ , ఆశ వర్కర్స్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

– మంథనిలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



**మంథని, తెలుగు వెలుగు**

ఎంతో మహిమాన్వితము కలిగిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి బుధవారం మంథనిలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా భక్తులు ఘనంగా పూజ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల రాకతో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

**శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విశిష్టత :**

దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన ఈ రోజును శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి గా పరిగణిస్తారు.

పూర్వం మూడు లోకాలను భయభ్రాంతులను చేస్తూ బాధిస్తున్న తారకా సురుడు అను రాక్షసుని బారి నుండి రక్షణ పొందుటకై దేవతలు బ్రహ్మదేవుని శరణువేడారు. దానికి బ్రహ్మ వారికి ఒక సూచన చేశారు. ఈ తారకాసురుడు అమిత తపోబల సంపన్నుడు, అమిత బలశాలి, వీనికి ఈశ్వర తేజాంశ సంభవుని వల్లకాని వానికి మరణము లేదని తెలిపారు. కావున మీరు సతివియోగ దుఃఖముతో ఉన్న ఈశ్వరునకు ఆ సతీదేవియే మరు జన్మయందు గిరిరాజు హిమవంతునకు పుత్రికగా అవతరించిన ఆ పార్వతీదేవికి వివాహం జరిపించండి. వారికి కలుగు పుత్రుడే తారకాసురుని సంహరించగల సమర్థుడు అవుతాడు అని అన్నారు.

అప్పటికే తపోదీక్షలో ఉన్న పరమశివునకు సేవలు చేస్తున్న ఆ జగన్మాత పార్వతికి శివునకు అన్యోన్యత చేకూర్చే వాతావరణాన్ని కల్పించేందుకు దేవతలు మన్మథుని ఆశ్రయిస్తారు. మన్మథుని పూలబాణాలతో ఈశ్వరుని చలింపచేసి తాను ఈశ్వరుని ఆగ్రహానికి గురు అయినా పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి మన్మథుడు కారణ భూతుడవుతారు. కళ్యాణం అనంతరం దేవతల అభ్యర్ధనమేరకు పునర్జీవింపబడతారు.

ఇలా ఉండగా పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయానంద సమయములో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి ప్రవేశిస్తాడు. అది గ్రహించిన పరమ శివుడు తన దివ్య తేజస్సును ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశపెడతాడు. దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము ఆ సమయమందు ఆ నదిలో స్నానమాడుచున్న షట్కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్ర తేజమును వారు భరించలేక రెల్లుపొదలో విసర్జిస్తారు. అంత ఆ ఆరు తేజస్సులు కలసి ఆరు ముఖాలతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఇది తెలిసిన పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు.

ఆ బాలుడు గంగాగర్భంలో తేజో రూపంలో ఉన్నందుకు గాంగేయుడని , షట్కృత్తికలు వానిని పెంచి పెద్దచేసిన కారణం వల్ల ఆరు ముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖుడని, కార్తికేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్యస్వామి అని నామాలతో పిలువసాగారు.

కారణజన్ముడైన ఈ స్వామి పార్వతి పరమేశ్వరులు, దేవతలు కోరిక మేరకు కుమారస్వామిగా చేసి , వానిని దేవతల సర్వ సైన్యాధ్యక్షునిగా నియమించి పరమేశ్వరుడు "శూలం" మొదలైన ఆయుధాలను ఇవ్వగా జగన్మాత పార్వతి కుమారుని దీవించి "శక్తి" అను ఆయుధాలను ఇచ్చి సర్వశక్తివంతుడ్నిచేసి, తారకాసురునిపై యుద్ధ శంఖారావాన్ని మ్రోగిస్తారు.

స్వామి నెమలి వాహనారూఢుడై ఆరు ముఖాలు పన్నెండు చేతులతో ఉగ్రరూపందాల్చి ఆరు చేతులతో ధనస్సులను మరో ఆరు చేతులతో బాణాలు ధరించి కొన్ని అక్షౌహిణులను సంహరించి, రాక్షస సేనను ఒకేసారి సంహరించాలని తలచి సర్పరూపం దాల్చి వారిని ఉక్కిరి బిక్కిరి చేసి, భీకర యుద్ధములో తారకాసురుని సంహరించి విజయుడవుతారు. సర్వశక్తి స్వరూపుడైన ఈ స్వామికి దేవేంద్రుడు దేవసేనతో వివాహము జరిపిన ఈ రోజును "శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి"గా పరిగణిస్తారని , సర్వులకు పూజ్యనీయులైన శ్రీ వేదవ్యాసులవారు దీని విశిష్టతను వివరించారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి దేశమంతటా దేవాలయాలు ఉన్నాయి. ఈ రోజున "శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి భక్తులు కళ్యాణోత్సవములు, సహస్రనామ పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి ఆరాధనవల్ల నేత్రరోగాలు చర్మవ్యాధులు తగ్గుతాయని పెళ్లికాని వారికి వివాహం జరిగి సత్‌సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లు తారని ప్రజల విశ్వాసం. అలా సంతానం కలిగినవారు శ్రీ స్వామివారి సహస్రనామాలలో ఇష్టమైన పేరును వారి బిడ్డలకు పెట్టుకుంటారు. ఈ పుణ్యదినమున శ్రీ స్వామికి పాలు, పండ్లు , వెండి , పూలు పడగలు , వెండి కళ్ళు మొదలైన మొక్కుబడులు సమర్పిస్తారు.

పుణ్యప్రదమైన శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి రోజున మనమంతా శ్రీ స్వామి విశేష పూజలు గావించి శ్రీ స్వామివారి కృపాకటాక్ష వీక్షణలు పొందుదాము.

సుబ్రహ్మణ్య స్వామివారిని ఆరాధిస్తే పెళ్ళి కాని వారికి సంతానం లేని వారికి ఇది అమృత తుల్యమైన అవకాశం. సుబ్రహ్మణ్యుని అనుగ్రహముతో వివాహ ప్రాప్తి సత్సంతానం , వంశాభివృద్ధి , జ్ఞానము , తేజస్సు, పాప కర్మల నుండీ విముక్తి కలుగుతుంది.

# కూలితే కేసీఆర్ గారి పేరు.... మంచిగా ఉంటే ఇందిరమ్మ పేరు...

అధికారులు, ఆర్ అండ్ బి డిఈ భద్రయ్య మీడియా పరంగా పూర్తిస్థాయిలో పని కాలేదని వివరణ ఇచ్చిన.. పట్టించుకోని ప్రజా ప్రభుత్వం

మీకు ధైర్యం ఉంటే... పేదలకు నిర్మించే ఇందిరమ్మ ఇల్లు... పునాది నుండి మొదలుపెట్టండి.

కెసిఆర్ హయాంలో అభివృద్ధి అయిన వాటికే రంగులు వేసి... ప్రచారం చేసుకుంటున్నారు... ఇకనైనా మారండి..

ఒకవైపు వేములవాడ రాజన్న క్షేత్రంలో... అభివృద్ధి పేరిట... నిర్వాసితులు నష్టపోతున్నారు..

కెసిఆర్ ప్రభుత్వంలో నిర్వాసితులకు న్యాయం జరిగింది...

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్పష్టతలేని అభివృద్ధి... వ్యాపారస్తులకు, నిర్వాసితులకు కష్టాలు





**వేములవాడ, తెలుగు వెలుగు**

భారత రాష్ట్ర సమితి కెసిఆర్ గారి సాధ్యంలో గత 10 ఏళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ వచ్చిన రెండేళ్లలో మాత్రం కూల్చడం, ఎగబెట్టడం, కుంగడం ఇలా చెప్పుకుంటూ పోతే వారి హయాంలోనే ఇవన్నీ జరుగుతున్నాయనీ వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాజీ సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్ లు మాట్లాడుతూ కెసిఆర్ గారి హయాంలో జరిగిన అభివృద్ధికి రంగులు వేసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో పేదల కోసం గత ప్రభుత్వంలో బస్ డిపో వద్ద డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని సేకరించి దాదాపు 144 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రణాళిక సిద్ధం చేసి పునాది నుండి స్లాబ్ వరకు నిర్మించినతరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఈనాడు వాటికి ఇందిరమ్మ ఇల్లు అని పేరు పెట్టి పేదలకు ఇస్తామని కేవలం వాళ్లకు నచ్చిన వాళ్లకే 144 మంది లిస్ట్ లో పేరు చూపించి.. స్థలాలు లేని దాదాపు 1500ల మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించారు.. అర్హత గల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిన్నటి రోజున గౌరవ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు, జిల్లా అధికారులతో కలిసి పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లారు. కానీ అక్కడ అధికారుల వైఫల్యమో... సమన్వయ లోపము తెలియదు కానీ.. ఒకేసారి చాలామంది ఇంకా అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి మరమ్మత్తుపనులు చేయక, రాగడి నేల కావడంతో పూర్తికాని ఫ్లోరింగ్ మీద నిలబడడంతో కూలిపోయింది. దీనిపై ఆర్అండ్ బి డిఈ శాంతయ్య నిన్నటి రోజున వివరణ కూడా మీడియాలో ఇచ్చారు.. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంటు, కాంక్రీటు కలుపుకోవడానికి మాత్రమే నామమాత్రంగా వేసామని తెలిపారు. పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని వారే స్పష్టంగా చెప్పారు. కూలితే కేసీఆర్ పేరు.. లేదంటే కాళేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ వాళ్లకు అలవాటైపోయింది.. మీకు ధైర్యం ఉంటే.. అధికారులతో విచారణ చేపట్టి నాణ్యత లోపించినట్లయితే పునాది నుండి మొదలుపెట్టి.. పూర్తి చేసి అర్హులకు ఇందిరమ్మ పేరు పెట్టి ఇల్లు ఇవ్వండి మేము కూడా అభివృద్ధినీ స్వాగతిస్తాం... మరొకసారి చెబుతున్నాం మళ్లీ కేసీఆర్ పేరు పెట్టి కాళేశ్వరం పేరు పెట్టి.. ఆరోపణలు చేసినట్లయితే సహించబోమని మీడియా ద్వారా హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాలా శ్రీనివాస్, అంజద్ పాషా, ఉమర్, సత్యనారాయణ రెడ్డి, మంత సందీప్, దమ్మ భాస్కర్, రాకేష్, రఫిక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్స్టిట్యూషనల్ డే




**సిరిసిల్ల తెలుగు వెలుగు**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తెలియజేశారు ముందుగా పాఠశాల విద్యార్థులందరికీ %ట-టూ% ప్రోగ్రాం ద్వారా ప్రసారమైన కార్యక్రమాన్ని చూపించడం జరిగింది మధ్యాహ్నం మూడు గంటలకు వారికి క్విజ్ పోటీలు నిర్వహించి అందులో ప్రథమ ద్వితీయ స్థానములు పొందిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాజ్యాంగము మూలంగానే మనకు విద్యాహక్కు సంభవించి మరి ఈరోజు ఉచిత నిర్బంధ విద్యను మనం పొందుతున్నామని విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారేపల్లి రాజు శనిగరం నారాయణ అజ్మీర కవిత జడల విజయశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఈ నెల 29న లోక కవి అందేశ్రీ యాది సభ

**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో**



ఇటీవల అకాల మరణం చెందిన లోక కవి అందెశ్రీ యాదిసభ కాకతీయ యూనివర్సిటీ సేనేట్ హాల్ లో 29 నవంబర్ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం అవుతుందని అందెశ్రీ ఆత్మీయులు,అభిమానులు తెలియజేసారు. ఈరోజు యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్ మాట్లాడుతూ అందెశ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ లేకుండానే తెలంగాణ చైతన్యాన్ని రగిలించిన లోక కవి అని అన్నారు. నాలుకోట్ల తెలంగాణ ప్రజలకు గల్లి గల్లిలో, గుడిసె గుడిసెలో తన గళంతో యుద్దానికి సిద్ధం చేసిన సామాజిక ఉద్యమ కారుడని కొనియాడారు. అందెశ్రీ అత్యంత సాధారణ జీవితాన్ని గడిపి తరతరాల యువతకు ఆదర్శంగా నిలిచాడని వారి యాది సభకు విద్యార్థులు పరిశోధకులు అధ్యాపకులు, ఉద్యమకారులు గాయకులు కవులు అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి వారికి నివాళులర్పించాలని కోరారు.ప్రెస్ మీట్ లో ప్రముఖ హోమియో డాక్టర్ వి ఎస్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాస్ రావు,కేయూ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు,కాకతీయ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ లింగయ్య, ప్రజా సంఘాల ప్రతినిధులు వెంగళ్రెడ్డి, రాజమహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్

**శంకరపట్నం తెలుగు వెలుగు**






శంకరపట్నం మోడల్ స్కూల్లో స్కూల్%-%లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కే ప్రభాకర్ ప్రారంభించారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవ్ ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించారుస్పోర్ట్స్ మీట్ ప్రారంభానికి ముందు విద్యార్థులంతా ఐక్యంగా మార్చ్‌ఫాస్ట్ ర్యాలీ నిర్వహించి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు ప్రారంభమయ్యాయి కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, రన్నింగ్, షాట్‌పుట్ తదితర క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పాఠశాల తరఫున పాల్గొననున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి ఆటల ద్వారా నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణతో పాటు క్రీడా ప్రతిభ మరింత మెరుగుపడుతుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు రాజు సతీష్ శివశంకర్ మహేందర్ రమణారెడ్డి మధుకర్ వనజ ఫర్వీన్ సంధ్య ఆర్ రజిత ఎస్ రజిత అనిత విమల శంకర్ నరేష్ తదితరులు పాల్గొని సహకరించారు

# పుస్తకం ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో**



కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా అనుబంధ కాలేజీ, విద్యాసాగర్ కాలేజ్ ఫర్ విమెన్ కు చెందిన డాక్టర్ ప్రదీప్త ముఖర్జీ సంపాదకత్వంలో వెలువడిన చెందిన అధ్యాపకురాలు Conundrums of Depiction, Reception and Witnessing in Art, Literature and Cinema పుస్తకాన్ని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్, డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, గ్రంథకర్త డాక్టర్ ప్రదీప్త ముఖర్జీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకంలో ఆర్టికల్స్ ప్రచురితం చేసినందుకు ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు ను వైస్ ఛాన్సలర్ అభినందించారు.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

## – హైదరాబాద్–చెన్నై బుల్లెట్ ట్రైన్

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్25:**

చెన్నై– హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలి
- కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపించేందుకు, నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ?వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ?ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఉందని, ప్రజలు కాంగ్రెస్



అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూచించారు. దేశంలో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని, పార్టీలో అందరికీ గౌరవం దక్కుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రుణ మాఫీ వంటి పథకాలు ప్రతి గడపకూ చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల మద్దతు



పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని, ఈ విషయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని, గత ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని, మనం ఎల్లపుడు ప్రజల మధ్య ఉంటున్నామని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్, చెలకల తిరుపతి, నాగం కుమార్ జగన్మోహన్ రెడ్డి నాగం కుమార్, జగన్మోహన్ రెడ్డి, పిల్లి కనకయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీ రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధి లేదని ఆరోపిస్తూ బీసీ నేతల నిరసన

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్: నవంబర్ 26**
బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీలతో చేసిన హామీని నిలబెట్టుకోకుండా మోసం చేస్తుందనే ఆరోపణలతో బీసీ సంఘాల నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసుపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ
కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించి, బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని తీవ్రంగా విమర్శించారు. కులగణన పూర్తయినా, అసెంబ్లీలో బిల్లు ఆమోదమై గవర్నర్, రాష్ట్రపతికి పంపబడినా, కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోవడంతో 42% రిజర్వేషన్ల అమలు నిలిచిపోయిందని పేర్కొన్నారు.
"బీసీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను



తీవ్ర నిరాశకు గురి చేసింది. 42 శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేకపోతే బీసీ సమాజం తగిన గుణపాఠం చెబుతుంది," అని వారు హెచ్చరించారు.
గత ప్రభుత్వంలానే ప్రస్తుత ప్రభుత్వం కూడా రిజర్వేషన్లను 22%కు తగ్గించి పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లడానికి సిద్ధమవుతుండటం బీసీలను అణగదొక్కే కుట్ర అని స్పందించారు. బీసీలు కోరుకుంటే ప్రభుత్వాలను గద్దె దించడమూ, ఎక్కించడం కూడా తమ శక్తిలోనే ఉందని స్పష్టం చేశారు.
కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల బీసీ సమాజం పూర్తిగా మోసపోయిందని, ఇకపై కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో



లేరని వ్యాఖ్యానించారు. బీసీల రాజకీయ హక్కుల సాధన కోసం సమాజం మొత్తం ఏకం అయ్యే దిశగా కృషి చేస్తామని పిలుపునిచ్చారు.
"ఇప్పటికైనా ప్రభుత్వం జీఓ 46ను రద్దు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేసి, 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసే వరకు పోరాటం ఆగదు" అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవీంద్ర చారి, ఉమామహేశ్వర్, నరాల శ్రీకాంత్, దిలీప్, భార్గవ్, సందీప్, కిషోర్, బీసీ సంఘం నాయకులు తదితరులు

# రామాయంపేటమండలానికి చెందిన మండలానికి వందమంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు

- మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 26**
మెదక్ జిల్లా రామాయంపేట మండలానికి చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పుంజుకుంటుందని, నాయకుడు ఒక సేవకుడిలా పనిచేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సర్పంచ్



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి మెజార్టీ స్థానాల్లోగ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేయాలన్నారు. అసెంబ్లీఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో సత్తా చెప్పిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఈ కమందు కూడా రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజీవుగా సాగుతుందని తిరుగులేని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చే ప్రక్రియలోని పార్టీ ప్రతి ఒక్క నాయకుని కోరుతున్నానని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్రపార్టీ ప్రతి ఒక్క నాయకుని కోరుతున్నానని ఆయన తెలియజేశారు నాయకులు సుప్రభాత రావు, మహిపాల్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 26**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో , భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని , వారికి వివిధ క్రీడల గురించి సమగ్రంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని దీని ద్వారా విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. తల్లి తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించాలని , విజయం సాధించే విధంగా ప్రేరేపించాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను వివిధ సందర్భాలలో నిర్వహించడం జరుగుతుందని ,



అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు.
వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖో-ఖో, కబడ్డి, హ్యాండ్బాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ తదితర పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముందు



క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులతో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తామని ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, వ్యాయమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# అయితు రమేష్ బాబు మృతి పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆర్థిక సాయం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 26**
జమ్మికుంట పట్టణం కొత్తపల్లికి చెందిన ముల్కనూర్ పాలు డీలర్ అయితు రమేష్ బాబు నిన్నటి రోజు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ జమ్మికుంట ప్రతినిధులు, రీజన్ ఇన్‌చార్జ్ పవిత్రం శ్రీనివాస్ కి, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇల్లెందుల కిషోర్ గారికి తెలియజేశారు.
వారి ఆదేశాల మేరకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ప్రకటించిన తక్షణ ఆర్థిక సహాయం కింద, డిస్ట్రిక్ట్ వి 107ఏ గవర్నర్ ఇల్లెందుల కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) మృతుని కుటుంబానికి జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని క్లబ్ తరఫున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా ఆఫీసర్ గంప సురేందర్, వీణవంక జెర్సీ రామిడి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్, అయితు శ్రీనివాస్, అల్లాడి వీరన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
జమ్మికుంట వాసవి క్లబ్ తరఫున ఆర్థిక సహాయం అందజేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ కి, సెంథిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఫ్రీ ఇసుక పాలసీని అమలు చేయాలని

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 26:**



ఎన్టీపీసీ సమీపంలోని మేడిపల్లి గోదావరి ప్రాంతంలో ఫ్రీ ఇసుక పాలసీని అమలు చేయాలని.. 2000 మంది ట్రాక్టర్ల లేబర్లకు ఉపాధి కల్పించాలని ఎన్టీపీసీ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, కార్యదర్శి మంథని శివ కోరారు. బుధవారం ఎన్టీపీసీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గతంలో ఫ్రీ ఇసుక పాలసి వల్ల లేబర్లకు ఉపాధి దొరికిందన్నారు. ఇటీవల కొందరు నాయకులు ఎమ్మెల్యే మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తాము ఎవరికి డబ్బులు ఇవ్వడం లేదని, లేబర్ కుటుంబాల పొట్ట కొట్టే ప్రయత్నం ఇతర పార్టీ వారు చేయవద్దని వివరించారు. ఫ్రీ ఇసుక పాలసీ వల్ల వినియోగదారులకు తక్కువ ధరలో ఇసుక సప్లయి చేసి ఇల్లు కట్టుకునే వారికి భారం తగ్గించామని అన్నారు. మరోసారి ఫ్రీ ఇసుక పాలసీ అమలు చేసి లేబర్ల జీవితంలో వెలుగులు నింపాలని అన్నారు. అసోసియేషన్ సభ్యులు బండారి రాజేందర్, పోతరాజు అంజయ్య, సుధాకర్ రెడ్డి, వేముల వేంకటేష్, ఈదునూరి కుమార్, నేనవత్ లక్ష్మణ్, నరసింహ, వలీ, తాజ్, బండారి సతీష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# జమ్మికుంట పట్టణంలో సకల వృత్తి కళాకారుల పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 26**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ సదస్సు 28 /11/2025 రోజున ఉదయం 10 గంటలకు కళాభారతి కరీంనగర్ భారీ సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది దీనిని



పురస్కరించుకొని తాళ్లపల్లి సంధ్య గౌడ్ రాష్ట్ర అధ్యక్షుల వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జమ్మికుంట మోత్కులగూడెం చౌరస్తా దగ్గర దాట్ల నిర్మల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వారి మండల సభ్యులు, పింగిలి రమ, ఉయ్యాల సుజాత,కోరే స్వప్న, రావుల సంతోషిని, మేకల సౌజన్య,ఏభూషి లత, ఉప్పు మల్లేశ్వరి, తంద్ర కోమల, స్వర్ణలత, సప్న, సభ్యులతో పోస్టర్ విడుదల చేయడం జరిగినది

# గుంజపడుగులో రాజ్యాంగ,న్యాయ దినోత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 26**
మంథని మండలం గుంజపడుగు గ్రామం లో గురువారం న్యాయ, రాజ్యాంగ దినోత్సవాలు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఆదేశానుసారంగా గుంజ పడుగులోని ఉన్నత పాఠశాలలో, ప్రయాణ ప్రాంగణం వద్ద



అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పి ఎల్ వి, ఎల్ ఎస్ యు సి కమిటీ మెంబర్ ఎల్క సదానందం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక స్మరించడం జరిగింది. ప్రయాణ ప్రాంగ ఆవరణలో గ్రామ ప్రజలు,ఆటో డ్రైవర్లు,హమాలీలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శివ లీల,సురేష్,రవి,స్వామి, నరేందర్,భూమయ్య రవీందర్,సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంట రాజు తదితరులు పాల్గొన్నారు...

## ప్లాస్టిక్ డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు

- రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు
- పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తూర్పాటి శ్రీనివాస్




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం స్టేజి వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లను అతికించడం జరిగిందని బుధవారం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తూర్పాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో మూలమలుపులు, స్పీడ్ బ్రేకర్లు రోడ్డుపై స్పష్టంగా కనపడే విధంగా ప్లాస్టిక్ డ్రమ్‌లకు రేడియం స్టిక్కరింగ్ చేయడం జరిగిందని, రేడియం స్టిక్కర్లు వాహనదారులకు ముందుగానే హెచ్చరికలు అందజేసే విధంగా ఉండడంతో ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని అన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ ర్యాలీని విద్యార్థులు పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీక్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, మమతారెడ్డి, మిర్యాల మమత,లీలావతి, ఇన్చార్జులు అంజయ్య, అరుణ్, రజిత, ప్రవళిక, యశస్విని, హరీష పీఈటీలు సుధాకర్, తిరుపతి, మారుతి, కవిత , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్యూటీ పట్ల బాధ్యతగా ఉండాలి

- ఆలయ హోంగార్డులకు ఈఓ సూచన



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆలయ ఈవో ఎల్. రమాదేవి అన్నారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తులతో మర్యాదగా మాట్లాడాలని హోంగార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 27**
76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంథని బస్ డిపో ఆవరణ లో ఉద్యోగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి భారత రాజ్యాంగ నిర్మాణ ఆమోద దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ సుజాత, మెకానికల్ సూపరిండెంట్ ఇక్బాల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి, ఎడిసి ఐలయ్య, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శనిగరపు సదయ్య మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేస్తా..

- కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 26:**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రొటోకాల్ పాటించకపోవడం పట్ల నేషనల్ ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేస్తానని రామగుండం కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎంపీగా ఎన్నికైన గడ్డం వంశీకృష్ణ పట్ల అధికారులు చిన్నచూపు చూస్తూ అవమానిస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ఇటీవల ఈఎస్ఐ హాస్పిటల్ స్థల పరిశీలనకు వస్తున్నామని అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చినా కనీస ఏర్పాట్లు కూడా చేయకపోవడం ఆయనను అవమానించేవిధంగా వారి వ్యవహారం ఉందన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కూడా ప్రొటోకాల్ పాటించకుండా ఎంపీని ఆహ్వానించలేదని, ఇది క్షమించరానిదన్నారు. దీనిపై నేషనల్ ఎస్సీ కమీషన్ కు పోస్ట్ కార్డుల ద్వారా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# 46 జీవో రద్దు చేయాలని డిమాండ్

- జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్




**తెలుగు వెలుగు ప్రతినిధి భూపాలపల్లి, నవంబర్ 26:**
బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రీలే నిరాహార దీక్ష నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్ నాయకత్వంలో జరిగిన ఈ దీక్షలో ముందుగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు.
దీక్ష శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర బీసీ జేఏసీ కమిటీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు ఈ దీక్ష చేపట్టామని పేర్కొన్నారు.
ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని ఇప్పుడు విస్మరించిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 46 ను రాజకీయంగా బీసీలకు సమాధి రాయిలా నిలిచే నిర్ణయంగా రమేష్ అభివర్ణించారు. గతంలో విడుదలైన జీఓ 9 తరహాలోనే ఇప్పుడు జీఓ 46 కూడా బీసీలకు ద్రోహమేనని, ఈ జీవోను రద్దు చేసే వరకు బీసీల పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.
కాంగ్రెస్%-%బీజేపీ పార్టీల మధ్య చీకటి ఒప్పందం వల్లే ఈ జీవో బయటకు వచ్చిందని ఆరోపించిన రమేష్, సర్పంచ్ పదవులను అగ్రకులాలకే కట్టబెట్టాలని ప్రభుత్వం యత్నిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి రిజర్వేషన్లపై చట్టం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, రెండు పార్టీలు మాట మార్చి బీసీలకు ద్రోహం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.
బీసీల పోరాటాలు కొత్త కాదని, సాధించేవరకు కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించే ఉద్యమాలు తప్పవని ఆయన అన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ ఎన్నికలను నిలిపివేసి, రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం బలమైన పోరాటం చేపట్టాలని డిమాండ్ చేశారు.
**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**
బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి, కో%-%కన్వీనర్లు బర్ల గట్టయ్య, అమృత అశోక్ కురుమ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కుసుమ రాము, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఎస్సీ%-%ఎస్టీ%-%బీసీ సంఘం జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్, సేవలాల్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంధోష్ నాయక్, బీజేపీ భూపాలపల్లి అధ్యక్షుడు గీసా సంపత్ కుమార్, బీఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, సామాజిక ఉద్యమకారులు శిలపాక హరీష్, బీసీ సంఘ నాయకులు ఎంజాల రమేష్, మాధవచారి, తీగల సంతోష్, మైనార్టీ నాయకులు బాబర్ పాషా, బీసీ మహిళా నాయకులు పుట్టపాక పుష్ప, లక్ష్మి, పద్మవతి

## శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

- భారత రాజ్యాంగ దినోత్సవ సమావేశాన్ని నిర్వహించిన
- కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధినవంబర్ 26**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బాలకృష్ణ రాజ్యాంగం గురించి మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ ఆమోదం పొందిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం అని వారు తెలియజేశారు భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అలాగే భారత రాజ్యాంగాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు అధ్యాపకులు శ్యామయ్య, మహేష్ గౌడ్, స్వామి, మదన్ మోహన్, శ్రీనివాస్, మాలతీదేవి, సునీల్,రేణుక దేవి అధ్యాపకేతర సిబ్బంది ఇమ్రాన్ అక్బర్ లు తెలియజేశారు

## జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ కార్యక్రమం




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 26**
జమ్మికుంట మండలం, కోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం ఉపాధ్యాయ వృత్తిలో 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. భాగంగా, తాను ఇంటి టెర్రస్‌పై పెంచిన మొక్కల నుండి 63 మొక్కలను పాఠశాలకు తీసుకువచ్చి, విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత నాటించారు.
ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారిని మంతిని హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్లాస్టిక్ బాటిళ్లను వివిధ ఆకృతుల్లో మార్చి వాటిలో మొక్కలను పెంచే గుడిమిల్ల బలరాం సృజనాత్మకతను ప్రశంసించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.
కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ తిరుపతయ్య (మానవ హక్కుల వేదిక), హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
పాఠశాల సుందరీకరణతో పాటు పర్యావరణ పరిరక్షణ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం ని అందరూ అభినందించారు.

## ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం..

-సంగారెడ్డి జిల్లాలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
-జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య





**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగమన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనదే అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు, చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభ గల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్య మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో న్యాయ సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాదిగా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్సే...

- ఆనాడు నెహ్రూ అయితే నేడు దుద్దిళ్ల శ్రీధర్
- రెండేళ్ల పాలనలో రెండు పనులు చేయని కాంగ్రెస్
- దుద్దిళ్ల నేతృత్వంలోనే బీసీలకు అన్యాయం జరిగేలా రిజర్వేషన్
- సమన్వయంతో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేయండి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27**
అనాదిగా బీసీ సామాజికవర్గాన్ని మోసం చేస్తుంది కాంగ్రెస్ పార్టీనేనని, నెహ్రూ నుంచి మొదలు రాహుల్ గాంధీ వరకు మోసం చేస్తూనే ఉన్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హడావుడిగా ఎన్నికలకు వెళ్లి తమ మీద ఉన్న మచ్చను తొలగించుకోవాలనే ప్రయత్నం చేస్తోందని, జూబ్లీ ఎన్నిక గెలువడంతోనే ఇక మమ్మల్ని ఎవరూ నిలదీయరనే ఎదురు లేదనే ధీమాతో ఎన్నికలకు పోతాండ్లని బావించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా దాడులు చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడితే నిలువరించే ప్రయత్నం చేస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కనీసం రెండు పనులు కూడా చేయకుండా ముందుకు వెళ్తున్న విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా ఎక్కువ శాతం ఉన్న బీసీలను మోసం చేయడం పరిపాటిగా మారిందనే విషయాన్ని బీసీ సామాజికవర్గానికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీ సామాజిక వర్గాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కుటుంబం వాడుకుని ఈ వర్గాలకు మేలు చేస్తడని బావిస్తే ఎమ్మెల్యే కులం, కుటుంబం లేకపోయినా ఆదరించి అందలం ఎక్కిస్తే మనల్నే మోసం చేస్తున్నాడని అన్నారు. కులం మీద దూషిస్తాండ్లు నేను ఈ కులంలో పుట్టాలని అనుకున్నానా అని ఎమ్మెల్యే అంటున్నాడని, అయితే ఆ కులంలో పుట్టినా సంఖ్య లేకపోయినా 40ఏండ్లు అవకాశం ఇస్తే స్థానికంగా ఎన్ని ఓట్లు ఉన్నయో కుటుంబాలు ఎన్ని ఉన్నవో తెలియదా అని ప్రశ్నించారు. 60 నుంచి 70శాతం ఉన్న బీసీలు అధికారం ఇచ్చి అందలం ఎక్కిస్తే ఎమ్మెల్యే తన చేతితోనే మానీఫెస్టో రాసి మనల్ని పూర్తిగా మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. బీసీలను మోసం చేయడంలో ఆనాడు నెహ్రూ అయితే ఈనాడు దుద్దిళ్ల శ్రీధర్ అని అన్నారు. సర్పంచ్ రిజర్వేషన్ విషయంలోనే తేటతెల్లమైందని, మహాముత్తారం, పలిమెల మండలాల్లో ఒక్క బీసీకి సర్పంచ్‌గా అయ్యే అవకాశం కల్పించలేదన్నారు. జిల్లాలో సంఖ్యను పూరిస్తు మండలాల్లో బీసీ సామాజికవర్గ సంఖ్య ఉన్నచోట తగిన ప్రాధాన్యత లేకుండా దుద్దిళ్ల నేతృత్వంలో రిజర్వేషన్ ప్రక్రియ జరిగిన విషయాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈవర్గాలకు అనాదిగా అలవాటు అయింది వీళ్లకు ఏమీ అర్థం కాదు ఏమీ చేయలేరని బావిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనం చూస్తుంటే వింటుంటూగానే మోసం చేస్తున్నాడని, ఇటీవలికాలంలో ఎన్ని జీఓలు తీసుకువచ్చాడో అందులో ఏ జీఓ పనికి రాదని తెలిసినా జారీ చేసిన విషయాన్ని ఆయన వివరించారు. బీసీలకు రాజకీయంగా, విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తామని మానీఫెస్టోలో పొందుపర్చారని, కానీ ఇప్పుడు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్‌ల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు రావచ్చు కానీ కాంట్రాక్ట్‌లు, బ్రాండీ షాపుల కేటాయింపులు వాళ్ల చేతుల్లోనే ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే అన్ని కులాలకు కార్పోరేషన్‌లు పెడుతామని చెప్పిండ్లని గుర్తు చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మంథని ఎమ్మెల్యే కాపోళ్లు కార్పోరేషన్ కోరుకుంటాండ్లని మాట్లాడిండే తప్ప కావాలని డిమాండ్ చేయలేదని, ఈనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా కాపులకు కార్పోరేషన్ ఇవ్వలేదన్నారు. ఆనాడు కార్పోరేషన్ కావాలంటేనే పాలాబిషేకాలు చేసిండ్లని ఆయన అన్నారు. కేవలం తాను కాపు సామాజికవర్గం కాబట్టే ఆనాడు కాపులపై ప్రేమ వొలకబోసారని, రైతులకు బోనస్ ఇస్తామని ప్రకటించి మోసం చేసిన విషయాన్ని గమనించాలన్నారు. ఎన్నికలు ఓట్లు వస్తే కులాలను వాడుకుని అధికారంలోకి రావడాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కిన విషయాన్ని ప్రతి బీసీ తెలుసుకోవాలన్నారు. నమ్మించి అందలం ఎక్కి మనల్ని ఇక్కడే వదిలేయడం అలవాటుగా మారిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులను గుర్తించి గెలుపుకోసం సమిష్టిగా పని చేయాలన్నారు. వర్గాలుగా కాకుండా సమిష్టిగా ఆలోచన చేసి అభ్యర్థిని ఎంపిక చేయాలని, కల్మషం లేకుండా నాయకులు పని చేయాలన్నారు. ఆనాడు కొంతమంది నాయకుల కోసం పోరాటం చేసి అందలం ఎక్కిస్తే నమ్మించి మోసం చేసి వెళ్లిపోయారని,అలాంటి వాళ్ల గురించి ఆలోచన చేయవద్దని అన్నారు. సమిష్టిగా కృషి చేస్తేనే ఫలితం సాధ్యమని ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రభుత్వ వైఫల్యాలను, దుద్దిళ్ల మోసాలను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్టీ కులాలకు తీరని అన్యాయం కరీంనగర్ జిల్లా రిజర్వేషన్లపై ఆదివాసీ సంఘాల ఆగ్రహం

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 26**
కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీ కులాలపై తీవ్రమైన అన్యాయం జరిగినట్లు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆరోపించింది. 2019 ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చిన గ్రామాలకు ఈసారి రిజర్వేషన్ ఇవ్వకుండా ప్రభుత్వం జారీ చేసిన జీవో లోని రిజర్వేషన్ రొటేషన్ పద్ధతిని పూర్తిగా ఉల్లంఘించిందని సంఘ



నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
సంఘం వివరాల ప్రకారం, 2019లో క్రింది గ్రామాల్లో ఎస్టీ రిజర్వేషన్ అమల్లో ఉంది:
వీణవంక మండలం
హిమ్మత్ నగర్ – సర్పంచ్
కోర్కల్ – వార్డ్ మెంబర్
మానకొండూరు మండలం
పోచంపల్లి – సర్పంచ్
మానకొండూరు – వార్డ్ మెంబర్
కొత్తపల్లి మండలం
చింతకుంట – సర్పంచ్
జమ్మికుంట మండలం
మాచినపల్లి – వార్డ్ మెంబర్
అయితే, ఈ గ్రామాలకు రొటేషన్ ప్రకారం 2025లో కూడా ఎస్టీ రిజర్వేషన్ కొనసాగాల్సి ఉన్నప్పటికీ, ఈసారి ఒక్క గ్రామానికీ రిజర్వేషన్ ఇవ్వలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తి స్థాయి అన్యాయం అని, ఎస్టీ వర్గాల రాజకీయ హక్కులను ఖాళీ చేతులతో వదిలేసినట్టేనని వారు మండిపడ్డారు.
జిల్లా కలెక్టర్ ని తక్షణం స్పందించి రిజర్వేషన్ పదిపాదికను (రిజర్వేషన్ మాట్రిస్) సవరించి పునర్విమర్శించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పూతాడి శ్రీనివాస్, నాయకులు కుతాడు తిరుపతి కుమారస్వామి ఇతర సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# వరి కొయ్య కాలను కాల్చడం వలన భూమి భూస్వరాన్ని నష్టపోవడం జరుగుతుంది

- వెల్దుర్తిమండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 26**






వరి కోత కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చడంతో భూస్వరాన్ని నష్టపోవడం జరుగుతుందని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట కోత కోసినకాళ్లు కాల్చడం వల్ల భూసారం దెబ్బ తినడమే కాకుండా భవిష్యత్ తరాలకు వ్యవసాయాన్ని ప్రశ్నార్థకం చేసే అనేక నష్టాలు పొంచి ఉన్నాయని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. వరి కోయ కాలు కాల్చడం వల్ల భూసారం తీవ్రంగా దెబ్బ తింటుంది, సూక్ష్మ జీవులు, మిత్ర పురుగులు నశించిపోతాయని అన్నారు. పొలం పైపురా గట్టిగా మారి మీరు భూమిలోకి ఇంకే గుణాన్ని కోల్పోతుంది. దట్టమైన పొగ కారణంగా వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల శ్వాస కోశ, అనారోగ్య సమస్యలు తలెత్తుత్తాయి.
కలియ దున్నితే కలిగే ప్రయోజనాలు
అందుకు రైతులు వరి కొయ్య కళ్లను కలియ దున్ని అందులో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేయాలి. వరి కొయ్య కళ్ళు కలియదున్నడం వల్ల సేంద్రీయ కారణం పెరిగి 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉంది.
దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫస్పేట్ చెల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురికి పోషకాలు అందుబాటులోకి వస్తాయి. డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుంది.
కళ్ళు దున్నడం వల్ల దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 నుంచి 4 శాతం నత్రజని అందుతుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మాజిద్ అలీ, సాయి కిరణ్, ఉత్తమ్, చంద్రవేణి రైతులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల వివరాల బోర్డు ఎక్కడ..

**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు జరిగిన నాటి నుండి నేటి వరకు ఎమ్మార్వోలుగా ఎవరెవరు విధులు నిర్వహించారో వారి సూచిక బోర్డు కార్యాలయంలో వివరాలతో ఉండేది. తీర చూస్తే 1985 నుండి 2006 వరకు మాత్రమే ఎమ్మార్వో అధికారులు పనిచేసినట్లు ఒక సూచిక బోర్డు ఓ మూలన దర్శనమిచ్చింది. 2006 నుంచి ఇప్పటివరకు 19 ఏళ్లు గడుస్తుంది.. మరి నాటి నుండి నేటి వరకు ఎంతమంది ఎమ్మార్వోలు, తహసీల్దార్ లుగా విధులు నిర్వహించారు అనే అధికారుల




వివరాలు కనరావడం లేదు. కారణాలు ఏంటో కానీ వివరాలు తెలిపే సూచిక బోర్డు ఏర్పాటు విషయంలో అధికారులు దృష్టి సరించకపోవడం దురదృష్టకరమని కార్యాలయానికి వచ్చే పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి



అధికారులకు సంబంధించిన వివరాలతో కూడిన సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని, ఇది భవిష్యత్తు ఉపయోగకరంగా ఉంటుందని కొంతమంది మేధావులు కూడా అంటున్నారు.

# జోగిపేట లో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- ఓటు అనే ఆయుధం పేదవాడికి దనవంతుడికి సమానమే మందాల భాస్కర్



**తెలుగు వెలుగు అందోలు ప్రతినిధి:**
అందోలు జోగిపేట మున్సిపల్ పరిదిలో రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జోగిపేటలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయు జెఏసి పిహెచ్ డి స్కాలర్ మందాల భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్పతనాన్ని కీర్తించాడు. ఓటు అనే ఆయుధాన్ని పేదవాడికి, దనవంతుడికి సమానమే అని కొనియాడుతూ విద్యా వైద్యా రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం మరియు కార్మికులకు పని గంటలను కూడా రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, ఇఫ్లు విద్యార్థి బానుతేజ, జిల్లా విజిలెన్స్ మానీటరింగ్ కమిటి మెంబర్ బహుజన ప్రసాద్, నియోజకవర్గం అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకులు దీనా భాంధవ్, మొగులయ్య, ఎంపీటీసీ రాజు, దుర్గయ్య,పట్టణ అధ్యక్షులు పెండా గోపాల్, పద్మారావు, పోచయ్య, వేణుగోపాల్ , నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య స్వామికి కల్యాణం

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 206**





సుబ్రహ్మణ్య స్వామి వారికి ఫలపంచామృతాభిషేకం విశేష హారతులిస్తున్న ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మసుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిదిలో సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణ వేడుకలను నిర్వమించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, ముక్క ప్రభాకర్, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, అంజనేయులు. మాజీ కార్పోరేటర్ వంగళ శ్రీదేవితోపాటు భక్తులు పాల్గోన్నారు.

# మెదక్ జిల్లాలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలియజేసిన

- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 26**









మెదక్ జిల్లా పరిధిలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన దాంపత్య జీవనాన్ని ప్రారంభించిన వధూవరులకు ఆశీర్వచనాలు అందజేస్తూ జీవితంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆనందం నిండాలని ఆకాంక్షించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి వివాహాల అనంతరం శివ్వంపేట మండలంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీనీవాస్ రెడ్డి హత్నూర మండలం నాగారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు.
వారికి కండువా కప్పి ఘన స్వాగతం పలికిన ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని కాంగ్రెసు ప్రభుత్వమే ప్రజల సంక్షేమానికి హామీగా నిలుస్తుందని గ్రామ గ్రామానికీ పార్టీ బలం పెరుగుతున్నందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు సంపూర్ణ సహకారం అందిస్తూ ప్రజల కోసం కలిసి పని చేయాలని కోరారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456